

జిల్లా ఓటర్లు.. 17,72,022

ఎట్టకేలకు తుది ఓటర్ల జాబితా విడుదలైంది. స్పెషల్ సమ్మరి రివిజన్ - 2024లో చివరి అంకం పూర్తయింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల జాబితాలను జిల్లా యంత్రాంగం విడుదల చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఒక సాఫ్టు, ఒక హార్డ్ కాపీలను అందజేసింది. అలానే సీఈవో ఆంధ్ర వెబ్‌సైట్‌లోనూ ఓటర్లకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనందున ఇంకా ఎవరైనా ఓటు పొందలేకపోయి ఉంటే వారు కొత్తగా ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంది. అలానే ఎవరైనా చనిపోయినా, చిరునామా మారినా సంబంధిత దరఖాస్తులను పెట్టుకోవచ్చు.

- మహిళా ఓటర్లే అధికం
- స్వల్పంగా పెరిగిన ఓట్లు
- పారదర్శకంగా రూపొందించామన్న కలెక్టర్
- గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందజేత
- ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో..

గుంటూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 9,13,852 మంది ఓటర్లతో మహిళలు తమ పైచేయిని నిలబెట్టుకొన్నారు. తద్వారా మొత్తం ఓటర్లలో 51.65 శాతంగా ఉన్నారు. పురుషులు 8,55,262, ట్రాన్స్‌జెండర్లు 191 కలిపి మొత్తం ఓటర్లు 17,69,305 మంది ఉన్నారు. వీళ్ల కాక ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు పురుషులు - 724, మహిళలు 206, సర్వీసు ఓటర్లు పురుషులు 1714, మహిళలు 73 కలిపి మొత్తంగా 17,72,022కి ఓటర్ల సంఖ్య చేరుకొన్నది. ముసాయిదా ఓటర్ల జాబిత ప్రచురించేనాటికి 17,37,447 మంది ఓటర్లున్నారు. దీనిని పరిగణనలోకి తీసుకొంటే చేర్పులు, తొలగింపులు అనంతరం 34,575 మంది ఓటర్లు పెరిగారు. అలానే 18-19 ఏళ్ల వయస్సు ఓటర్లు 14,399 మంది ఉంటే ఆ సంఖ్య నేడు 35,762కి పెరిగింది. 80 ఏళ్ల వయస్సు దాటిన ఓటర్లు 31,800, దివ్యాంగులు 14,270 మంది ఓటర్లున్నారు. లింగ నిష్పత్తి ప్రతీ 1000 మంది పురుషులకు 1069 మంది మహిళలున్నారు. ఎలక్టోరల్ పాపులేషన్ రేషియో ప్రతీ వెయ్యి మంది పౌరుల్లో 730 మంది ఓటర్లున్నారు.

30,862 ఓటర్లపై రాజకీయ పార్టీల తప్పుడు ఫిర్యాదులు..

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రత్యర్థి పార్టీల సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు పెద్ద సంఖ్యలో ఫారం-7లు పెట్టాయి. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెళ్లడంతో ఈసీ స్పందించి ఓట్ల తొలగింపు విషయంలో కొన్ని నిబంధన లు తీసుకొచ్చింది. దాంతో ఎవరైతే తప్పు డు దరఖాస్తులు పెట్టారో వారి పాచికలు పారలేదు. జిల్లాలో వివిధ రాజ కీయ పార్టీల నుంచి ఓట్ల తొలగింపు కోసం 45,309 దర ఖాస్తులు వచ్చాయి. ప్రధానంగా ఓటర్లు స్థానికంగా నివా సం ఉండటం లేద ని, చనిపోయారని అం దులో కారణాలను పేర్కొన్నారు. వీటన్నింటిని బీఎల్‌వోల ద్వారా ఈఆర్‌వోలు క్షేత్ర పరిశీలన చేయించగా 30,862 మంది ఓటర్లు స్థానికంగా నివసిస్తున్నట్లు తేలింది. అందుకు సంబంధించిన ఆధారాలను కూడా బీఎల్‌వోలు సేకరించారు. దాంతో ఆయా ఓటర్ల పేర్లను తుది ఓటర్ల జాబితా నుంచి తొలగించకుండా చర్యలు తీసుకొన్నారు. తప్పుడు ఫిర్యాదులు చేసిన వాటిల్లో సింహ భాగం వైసీపీకి చెందినవే ఉండటం గమనార్హం. కాగా రాజ కీయ పార్టీలు ఫిర్యాదు చేసిన వాటిల్లో 5,644 మంది చని పోయిన ఓటర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు 1,785, డబుల్ ఎంట్రీలు 980 ఉండగా వాటిని తొలగించారు.

ఇంటింటి పరిశీలనలో..

జిల్లావ్యాప్తంగా ఇంటింటి పరిశీలనలో 6,49,204 ఇళ్లల్లో నివసిస్తున్న 17,22,064 ఓటర్ల వివరాలను బీఎల్‌వోలు పరిశీలించారు. ఈ క్రమంలో ఓటు హక్కు లేని 18,092 మందితో ఫారం-6లు, చనిపోయిన/డ్యూప్లికేట్/శాశ్వత వలసకు సంబంధించి 30,903 ఓట్లను ఫారం-7లు పెట్టి తొలగించారు. 44,991 ఓటర్లకు కరెక్షన్లు, 18,141 ఓటర్ల చిరునామా మార్పుల దరఖాస్తులను పరిష్కరించారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు సంబంధించి మంగళగిరిలో ఐదు నూతన పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. దీంతో జిల్లాలో పోలింగ్ కేంద్రాల సంఖ్య 1879 నుంచి 1884కి పెరిగింది. ముసాయిదా ఓటర్ల జాబితా నాటికి జిల్లాలో జీరో, జంక్ క్యారెక్టర్ల డోర్ నెంబర్లతో 354 ఉండగా వాటిల్లో 321 పరిష్కరించారు. మిగిలిన 33 సాంకేతిక కారణాలతో ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఒకే డోర్ నెంబరుతో 10 మందికి మించి ఓటర్లున్న 7,055 ఇళ్లల్లో 1,04,172 ఓటర్లను పరిశీలించి 6,995 ఇళ్ల డోర్ నెంబర్లను సరి చేశారు. 60 డోర్ నెంబర్లకు సంబంధించి అశ్రమాలు వంటి వాటిల్లో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

కొన్ని తప్పులు అలానే..

ఓటర్ల జాబితాలు సోమవారం సాయంత్రం రాజకీయ పార్టీలకు అందించారు. అయితే వాటిని ఆయా పార్టీలు క్షుణ్ణంగా అధ్యయనం చేయలేకపోయాయి. పరిశీలించిన వాటిల్లో కొన్ని తప్పులు అలానే ఉన్నట్లు సమాచారం. కొంతమంది నిర్ణీత వ్యవధిలో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకొన్నా తుది ఓటర్ల జాబితాలో వారి పేర్లు లేవు. ఒకే ఇంట్లో భార్యభర్తని వేర్వేరు పోలింగ్ బూత్‌లలో ఓటుహక్కు కల్పించారు. కొన్ని చనిపోయిన ఓటర్లను అలానే ఉంచినట్లు రాజకీయ పార్టీల నాయకులు చెబుతున్నారు.

ఓటు హక్కు నిరంతర ప్రక్రియ

ఓటుహక్కు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంకా జిల్లాలో ఎవరైనా అర్హత ఉండి ఓటు హక్కు పొందలేకపోయి ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వాటిని సకాలంలో పరిష్కరించి ఓటుహక్కు కల్పిస్తామన్నారు. ఈవీఎంల గురించి కలెక్టరేట్‌లో ఒక ప్రదర్శన కేంద్రం ఏర్పాటు చేశామని, అలానే అన్ని నియోజకవర్గాలకు మొబైల్ కేంద్రాలను పంపించామని చెప్పారు. తప్పుడు ఫిర్యాదులు ఎవరూ చేయొద్దని హితవు పలికారు. గంపగుత్తగా క్లెయిమ్‌లు /అభ్యంతరాలు దాఖలు చేస్తే స్వీకరించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నగరపాలకసంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్‌వో చంద్రశేఖర్‌రావు, ఈఆర్‌వోలు ఏ రవీంద్రరావు, లక్ష్మీకుమారి, కే లక్ష్మీశివజ్యోతి, హరిహరనాథ్, ఆర్‌డీవో శ్రీకర్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శిరీష పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు జిల్లాలోని నియోజకవర్గాలలో ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	ట్రాన్స్‌జెండర్లు	ఎన్‌ఆర్‌ఐలు	సర్వీసు ఓటర్లు	మొత్తం
తాడికొండ(ఎస్‌సీ)	98,883	1,06,026	6	58	215	2,05,188
మంగళగిరి	1,37,938	1,48,444	19	58	141	2,86,600
పొన్నూరు	1,08,187	1,17,096	14	49	518	2,25,864
తెనాలి	1,27,603	1,36,795	38	170	288	2,64,894
ప్రత్తిపాడు(ఎస్‌సీ)	1,27,634	1,36,494	28	94	269	2,64,519
గుంటూరు పశ్చిమ	1,33,876	1,40,915	47	435	156	2,75,429
గుంటూరు తూర్పు	1,21,141	1,28,002	39	66	100	2,49,428
మొత్తం ఓటర్లు	8,55,262	9,13,852	191	930	1787	17,72,022

పల్నాడు జిల్లాలో.. 17,12,829

పల్నాడు జిల్లాలో స్వల్పంగా ఓట్లు పెరిగాయి. జిల్లావ్యాప్తంగా 17,12,829 మంది ఓటర్లు నమోదై ఉన్నారు. పురుషుల కంటే మహిళాల ఓటర్లే అధికంగా ఉన్నారు. 8,37,200 మంది పురుషులు, 8,75,433 మంది మహిళలు, థర్డ్ జండర్ 196 మంది ఓటర్లుగా ఉన్నారు. పురు షుల కంటే మహిళల ఓట్లు 38,233 అధికంగా ఉన్నాయి. అత్యధికంగా గురజాల నియోజక వర్గంలో 2,71,277 ఓట్లు నమోదు కాగా తక్కువగా పెదకూరపాడు నియోజకవర్గంలో 2,28,936 ఓట్లు ఉన్నాయి. ఓటర్ల జాబితా సవరణకు ముందు గత ఏడాది జనవరిలో 16,86,524 ఓట్లు ఉండగా సవరణ అనంతరం 17,12,829 ఓట్లు పెరిగాయి. ఏడాది కాలంలో 24,779 ఓట్లు పెరిగాయి. ఫారం -6లు 1,39,671 అందగా 1,10,345 ఆమోదించగా 24,400 దరఖాస్తులను తిరస్కరించారు. ఫారం-7లు 1,34,669 ధరఖాస్తులు దాఖలు కాగా 1,02,790 ఆమోదించగా 28,403 తిరస్కరించారు. ఫారం-8లు 1,07,568 దాఖలయ్యాయి. వీటిలో 97,654 ఆమోదించి 5,715 తిరస్కరించారు. ఈ మూడు రకాల దరఖాస్తులు 3,81,908 దాఖలయ్యాయి. వీటిలో 3,10,789 ఆమోదించగా 58,518 తిరస్కరించారు. కొత్తగా 1,11,178 ఓట్లు నమోదు కాగా 1,03,788 ఓట్లు తొలగించారు. తొలగింపుల్లో 60,678 మృతుల, 30,907 ఓట్లు వలసదారులు, 12,203 డబుల్ ఎంట్రీ ఓట్లు ఉన్నాయి.



బాపట్ల జిల్లాలో.. 12,75,540

ఈసీ విడుదల చేసిన తుది ప్రచురణలో బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం ఓట్లు 12,75,540గా పేర్కొనగా ఇందులో మహిళల వాటా 6,52,941గా ఉంది. పురుష ఓటర్లతో పోలిస్తే 30,415 మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. మొత్తం ఓటర్ల సంఖ్యలో 2,41,081 ఓట్లతో అద్దంకి ప్రథమస్థానంలో ఉండగా, 2,26,566 ఓట్లతో రేపల్లె రెండో స్థానంలో నిలి చింది. ఇక వరుసగా పర్చూరులో 2,25,770, చీరాలలో 1,98,643, వేమూరులో 1,95,756, 1,87,724 ఓట్లతో బాపట్ల చివరి స్థానంలో నిలిచింది. తుది ప్రచురణలో ఆశించిన స్థాయిలో జిల్లాలో పెరుగుదల కనబడలేదు. 2023 జనవరి 5నవిడుదల చేసిన ఫైనల్ పబ్లికేషన్‌లో జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 12,52,432గా చూపెట్టగా ప్రస్తుతం విడుదల చేసిన తుది జాబితాలో ఆ సంఖ్య 12,75,540కే పరిమితమైంది. గతేడాది తుది ప్రచురణతో పోలిస్తే కేవలం 23,108 ఓట్ల పెరుగుదల మాత్రమే నమోదు కావడం గమనార్హం. గతేడాది అక్టోబరులో విడు దల చేసిన ముసాయిదాతో పోలి స్తే ఈ వృద్ధి 12,408 ఓట్లకే పరిమితమైంది.



నాడు-నేడుకు నిధుల గ్రహణం

- విడుదల కాని నిధులు
- శ్లాబ్‌దశ దాటి ముందుకు కదలని అభివృద్ధి పనులు
- వాటర్‌ప్లాంట్స్ ఇన్‌స్టలేషన్‌కు నిధుల్లేవ్..
- మరోమూడు నెలల్లో ముగియనున్న విద్యాసంవత్సరం



లాలుపురం జడ్పీస్కూల్‌లో అసంపూర్తిగా భవనాలు

ఒక చోట శ్లాబ్ పూర్తయినా అంతర్గత గోడల నిర్మాణం జరగ లేదు.. మరో చోట ఇంకా శ్లాబ్ దశలోనే వెక్కిరిస్తున్న నిర్మాణాలు.. ఇంకో చోట ఎలక్ట్రికల్, పంబ్లింగ్ పనుల్లో జాప్యం.. మరోచోట వాటర్ ప్లాంట్స్ వచ్చినా ఇన్‌స్టలేషన్‌కు నిధులు లేక పరదాలు కప్పి నెట్టుకొస్తున్నవైనం.. ఇదీ ఉమ్మడి జిల్లాలో నాడు నేడు పనుల దుస్థితి. నిధుల విడుదలలో తీవ్ర జాప్యం కారణంగా కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో పనులు చేయడం లేదు. ఫలితంగా ఈ విద్యా సంవత్సరం నిర్మాణాలు అందుబాటులోకి వస్తాయో లేదోననే అనుమానం ప్రధానోపాధ్యాయులు వ్యక్తం చేస్తున్నారు.

గుంటూరు(విద్య), జనవరి 22: ఉమ్మడి జిల్లాలో నాడు నేడు పనులు రెండు విడతల్లో ప్రారంభం అయ్యాయి. మొదటి విడత దాదాపు 1,170 పాఠశాలల్లో పనులు ప్రారంభం కాగా రెండో విడత 680 పాఠశాలల్లో నిర్మాణాలు ప్రారంభించారు. నాడు నేడు పనుల్లో ప్రధానంగా అదనపు తరగతి గదుల నిర్మాణం, బెంచీల ఏర్పాటు, మరుగుదొడ్ల నిర్మాణం, ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్ బోర్డులు ఏర్పాటు, ఆర్వోప్లాంట్స్ నిర్మాణం ఇలా అనేక పనుల్ని ఇందులో చేర్చారు. తొలి విడతతో ఆర్భాటంగా శంకుస్థాపనలు చేసిన అనేక పనులు ఇంకా పూర్తిదశకు చేరుకోలేదు. ఇక రెండో దశ పనులు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి.

నిధుల విడుదల ఏదీ?

ప్రభుత్వం నాడు నేడు పనులతో సర్కారు పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామని సొంత డప్పు కొట్టుకుంటోంది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. ఉమ్మడి జిల్లాలో అనేక స్కూల్స్ మొదటి రెండో విడత నాడు నేడు పనులు అస్తవ్యస్తంగా, అసంపూర్తి ఉన్నాయి. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లోని స్కూల్స్ విషయం అటుంచితే గుంటూరు నగరంలోని ఎస్‌కేబీఎం(ఏటీ అగ్రహారం), పట్టాభిపురం మున్సిపల్ స్కూల్, కొల్లిశారద మున్సిపల్ స్కూల్ (కేవీపీ కాలనీ,) లాలుపురం జడ్పీ స్కూల్(వికలాంగుల కాలనీ) ఇలా అనేక చోట్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. కొన్ని స్లాబ్ పూర్తిగా కొన్ని ఫినిషింగ్ దశలో మరికొన్ని పిల్లర్స్ స్థాయిలో పనులు ఉన్నాయి.

వాటర్‌ప్లాంట్ మిషన్లకు ముసుగేశారు..

ప్రభుత్వ పాఠశాలల్లో నాడు నేడు పనుల్లో భాగంగా ఉమ్మడి జిల్లాలో అనేక స్కూల్స్‌కు వాటర్ ప్లాంట్స్ యంత్రాలు వచ్చాయి. వాటిని ఇన్‌స్టాల్ చేయడానికి కూడా నిధులు లేవు. ఒక్కో యంత్రం రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఖరీదు చేస్తుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఏజన్సీలు వీటిని తీసుకువచ్చి పాఠశాల ప్రాంగణాల్లో పెట్టి ముసుగేశారు. వీటిని ఇన్‌స్టలేషన్ చేయడానికి నిర్దేశించిన ప్రాంతంలో షెడ్డు నిర్మాణం జరగాల్సి ఉంది. షెడ్డు నిర్మాణం పూర్తి కాకుండానే వాటర్‌ప్లాంట్స్ మిషన్లు పాఠశాలలకు పంపారు. ఇప్పుడు అవి ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉన్నాయి. కాంట్రాక్టర్లు నిధులు చెల్లించకపోవడం వల్లే పనులు నిలిచి పోయినట్లు చెబుతున్నారు. ఈ విద్యాసంవత్సరం నాడు నేడుతో నిర్మాణాలు పూర్తి చేసుకున్న భవనాలు అందుబాటులోకి వస్తాయో లేదో వేచి చూడాలి. మరోవైపు నాడు నాడు పనుల సిమెంట్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, శానిటరీ మెటీరియల్‌తో తరగతి గదులు, ఇసుక, కంకర, ఇనుము వంటి మెటీరియల్‌తో పాఠశాలల్లో ఆటస్థలాలు నిండిపోయాయి. ఈ విద్యాసంవత్సరం నాడు నేడుతో నిర్మాణాలు పూర్తి చేసుకున్న భవనాలు అందుబాటులోకి వస్తాయో లేదో వేచి చూడాల్సి ఉందని హెచ్‌ఎంలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



గుంటూరు ఎన్జీవో కాలనీలోని ఎస్‌కేబీఎం స్కూల్‌లో ముసుగు వేసిన వాటర్‌ప్లాంట్ మిషన్

జై శ్రీరామ్

- అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్టకు సంఘీభావంగా పూజలు
- వాడవాడలా శ్రీరామునికి అభిషేకాలు, అన్నదానాలు
- భక్తుల ర్యాలీ.

గుంటూరు, జనవరి 22: నగరమంతా రామమయంగా మారింది. రామనామ జపంతో భక్తులు తన్మయంతో పులకరించిపోయారు. అయోధ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్టను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా శతాబ్దాల కల నెరవేరిన వేళ కనులారా వీక్షిస్తూ భక్తులు తన్మయత్వంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా నగరంలోని రామాలయాల్లో విశేష పూజా కార్యక్రమాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. నగరంలో భక్తులు శ్రీరాముని చిత్రంతో ఉన్న కాషాయ జెండాలతో నగరంలో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. నగరంపాలెంలోని కోదండరామాలయం, సీతారాములవారి ఆలయంతో పాటు పట్టాభిపురంలోని ఆలయం, సంపత్‌నగర్‌లోనున్న ప్రసిద్ధి చెందిన రామనామక్షేత్రంతో పాటు ప్రధాన రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో విశేషమైన పూజలతో పాటు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. రామనామ క్షేత్రంలో జరిగిన పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకొని రామనామజపంతో పులకరించిపోయారు. ఇక బస్టాండ్ రోడ్డులోనున్న పోలమాంబ ఆలయంలో ప్రత్యేకంగా పానకం, వడపప్పు పంపిణీ చేశారు. నల్లచెరువు ఎత్తు రోడ్డు సెంటర్‌లోనున్న శ్రీ ఆంజనే యస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం చేశారు. శ్రీబాలరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ పురస్కరించుకొని ప్రధాని మోదీకి పిలుపునకు స్పందించిన ప్రజలు ఇళ్లపై శ్రీరాముని చిత్రాలతో ఉన్న కాషాయ జెండాలను ఏర్పాటు చేశారు.

ప్రత్యక్ష ప్రసారాలు వీక్షించిన భక్తజనం...

అయోధ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని కనులారా వీక్షించేందుకు ప్రజలు ఉత్సాహం చూపారు. కొత్తపేటలో గాంధీబొమ్మ సెంటర్‌లో అయోధ్య రామమందిరం ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించేలా భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. ఆలయాల్లో, ఇళ్లలో టీవీలలో ప్రత్యక్ష ప్రసారాలను పెద్దఎత్తున ప్రజలు వీక్షించారు.





కొల్లిపరలో జరిగిన సీతారాముల కళ్యాణం, తిలకిస్తున్న గ్రామస్తులు

అంగన్‌వాడీలపై..వేటు

- తొలగింపు ఆదేశాలకూ లొంగని అంగన్‌వాడీలు
- ముఖ్య నేతల అరెస్టైయినా ఉద్యమంలోకి 1,734 మంది

గుంటూరు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ ఉద్యోగుల ఉద్యమం అలుపెరుగక సాగుతోంది. రోజులు వారాలైనా.. వారాలు నెలలైనా.. అదే పట్టుదలతో ఉద్యోగులు ఆందోళన సాగిస్తున్నారు. ప్రభుత్వం ఎస్మా హెచ్చరికలు చేసినా, ఎస్మా ప్రయోగించినా, చివరికి తొలగింపు ఆదేశాలు ఇచ్చినా ఉద్యోగులు మాత్రం తమ ధిక్కారాన్ని తెలుపుతూనే ఉన్నారు. సోమవారం ఉదయం ఉద్యోగాల్లో చేరనివారిని తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పష్టమైనా ఆదేశాలు జారీ చేసినా నారీమణులు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. ఎప్పటిలా విధులకు హాజరయ్యే అరకొర ఉద్యోగులు మినహా మెజారిటీ ఉద్యోగులు విధులకు హాజరు కాలేదు. గుంటూరు జిల్లాలో 2,881 మంది అంగన్ వాడీ ఉద్యోగులు ఉండగా కేవలం 1,146 మంది మా త్రమే సోమవారం విధులకు హాజరైనట్లు తెలుస్తోంది. వారిలో 600 మంది అంగన్వాడీ సహాయకులు కాగా, కేవలం 545 మంది మాత్రమే కార్యకర్తలు ఉన్నారు. జిల్లాలో 17 మంది మినీ అంగన్వాడీ ఉద్యోగులు వుం డగా వారిలో ఒక్కరంటే ఒక్కరే విధులకు హాజరయ్యారు.

నాయకులను ముందే అరెస్టు చేసినా..

చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా అంగన్‌వాడీ నేతలను, సంఘీభావం ప్రకటించిన సీఐటీయూ, ఏఐటీయూసీ, వామపక్ష పార్టీల నేతలను ముందస్తుగా అరెస్టు చేసి ఉద్యోగులను నాయకులు లేని ఏకాకులు చేసినా ఎవరికి వారుగా ఉద్యమంలో పాల్గొన్నారు. తమ నిరసన తెలిపేందుకు విజయవాడ వరకూ వెళ్లారు. అధికారిక లెక్కల ప్రకారం జిల్లా నుంచి 1,734 మంది 'ఛలో విజయవాడ' కార్యక్రమం లో పాల్గొన్నారని తెలుస్తోంది. వారిని అరెస్టు చేసి ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో అనేక స్టేషన్లకు తరలించారు తప్ప ఉద్యమాన్ని పోలీసులు మాత్రం ఆపలేక పో యారు. అంగన్‌వాడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దీప్తి సహా పలువురు నేతలను విజయవాడలో అరెస్టు చేసి మచిలీపట్నం స్టేషన్‌కు తరలించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నేతాజిని అరెస్టు చేసి తొలుత బందరు, ఆ తరువాత కృష్ణా జిల్లా గూడురు స్టేషన్లకు తరలించారు. సోమవారం సాయంత్రం వరకూ వారు స్టేషన్లోనే వున్నారు.

తొలగింపు ఉత్తర్వులు!

సోమవారం విధులకు హాజరుకాని ఉద్యోగుల తొల గింపునకు అధికారులు సమాయత్తమయ్యారు. ఉద యం 10 గంటలలోపు విధుల్లో చేరినవారు మినహా మిగిలినవారందరినీ తొలగించాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో స్థానిక కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారు (సీడీపీవో)లు చర్యలకు ఉపక్రమించారు. సోమవారం విధులకు హాజరు కానివారందరికీ మంగళవారం నాటికి తొలగింపు నోటీ సులు అందజేసేందుకు కసరత్తు చేస్తున్నారు. దీంతో పాటు సోమవారం విధులకు హాజరైన సహాయకులు (హెల్పర్ల)కు వర్కరుగా పదోన్నతి కల్పించాలని ప్రభు త్వం ఆదేశాలు ఇచ్చింది. దీనిపై ఉద్యోగులు తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. తమను విధుల నుంచి తొలగించినా ఉద్యమాన్ని ఆపేది లేదని హెచ్చరిస్తున్నారు.



గుంటూరులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

విజయకీలాద్రిపై సీతారాముల కల్యాణం



విజయకీలాద్రిపై సీతారామచంద్రుల స్వామి కల్యాణం

తాడేపల్లి టౌన్, జనవరి 22: అయోధ్య రామమందిర ప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా వేద విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులు శ్రీత్రిదండి చినజీయర్ స్వామి మంగళశాసనాలతో విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై సోమవారం శ్రీసీతారా ముల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొ ని సీతారాముల అనుగ్రహాన్ని పొందారు. అనంతరం అయోధ్య రామమందిర ప్రతిష్ఠా మహోత్సవాన్ని భక్తులందరూ వీక్షించే విధంగా ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు ఆలయ ప్రాంగణంలో ఎల్ఈడీ తెరను ఏర్పాటు చేశారు. శ్రీనివాసాచార్య స్వామి, మధుసూదనాచార్య స్వాముల పర్యవేక్షణలో సీతారామచంద్రులకు అష్టోత్తర శతనామార్చన, సామూహిక సంక్షేమ పారాయ ణ, శ్రీరామనామాన్ని 108 సార్లు వ్రాసి, శ్రీరామచంద్రుల వారికి భక్తులు నీరాజ నాలు అర్పించారు. అనంతరం ప్రతిష్ఠా మహోత్సవాన్ని అందరూ వీక్షించి తీర్థప్ర సాదాలు అందుకున్నారు. కాగా పెద్ద జీయర్ స్వామివారి పరమపద దినోత్స వం సందర్భంగా ఆయన విగ్రహానికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

ఘనంగా చలపతి ఆంజనేయులు పుట్టినరోజు వేడుకలు



వైవీ ఆంజనేయులుకు జ్ఞాపికను అందజేస్తున్న నాదెండ్ల రామారావు

తాడికొండ, జనవరి 22: చలపతి విద్యాసంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు పుట్టిన రోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. లాం చలపతి ఫార్మసీ కళాశాల, లాం, మోతడక ఇంజనీరింగ్ కళా శాల ల్లో కుటుంబసభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేశారు. ఫార్మసీ కళా శాల ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కళాశాలల సెక్రటరి వై సుజిత్‌కుమార్, ప్రిన్సిపాల్ ఎం చంద్రశేఖర్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు ఆంజనేయులుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

తుది ఓటర్ల జాబితా విడుదల

● మార్పులు, చేర్పులకు దరఖాస్తు చేసుకోండి : కమిషనర్

తాడేపల్లి టౌన్, జనవరి 22: భారత ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు ఎంటీఎంసీ పరిధిలో గల పోలింగ్ బూత్ నెం.19 నుంచి 66, (తాడేపల్లి అర్బన్) బూత్ నెం.140 నుంచి 201 (మంగళగిరి అర్బన్) వరకు గల పోలింగ్ కేంద్రాల కు సంబంధించి ఎస్.ఎస్.ఆర్. తుది ఓటర్ల జాబితాను తాడేపల్లి నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద సంబంధిత పోలింగ్ బూత్‌ల వద్ద ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంగళగిరి ఈఆర్వో ఏ లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఇంకా ఓటు హక్కు పొందనివారు ఓటు హక్కు కలిగిన వారి వివరాలు ఏవైనా మార్పులు, చేర్పులు ఉంటే సంబంధిత దరఖాస్తులు ఫారం 6, 7, 8 ద్వారా దరఖాస్తు చేసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నిర్మల్‌కుమార్, డిప్యూటి కమిషనర్ బి.శివారెడ్డి, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

వైభవంగా కోటి ఒక్క లింగాల ప్రతిష్ఠా మహోత్సవం

● శివనామ స్మరణలతో హోరెత్తిన వేమవరం

● అఘోరాల ఎదుట రామనామ గీతాలు

● భక్తులతో కిట కిట లాడిన శివాలయ ఆవరణం



అఘోరాల సమక్షంలో అమ్మా ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యుల గీతాలాపనలు

వేమవరం(ఫిరంగిపురం), జనవరి 22: మండలంలోని వేమవరం గ్రామంలో సుమారు రూ.70 కోట్లతో నిర్మిస్తున్న కోటి ఒక్క లింగాల శ్రీ మహంకాళి సహిత శ్రీమహా కాళేశ్వర స్వామి శివాలయాన్ని లక్ష మంది భక్తుల సమక్షంలో సోమవారం అమ్మా ఛారిటబుల్ వ్యవస్థాపకులు బాబా జ్ఞాన ప్రసన్న, ఉపాసకులు, సేవకులతో కలసి ప్రారంభించారు. మహాశివలింగానికి ప్రాణ ప్రతిష్ఠ, మహాకాళి మాత, శ్రీవిఘ్నేశ్వర స్వా ముల విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాలను అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ జరిగిన వెంటనే అదే ముహూర్తానికి ప్రాణ ప్రతిష్ఠా కార్య క్రమాలను దివ్యంగా జరిపారు. మొదటిగా అఘోరాల సమక్షంలో అమ్మా ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, లక్షలాది మంది భక్తులు శ్రీరామ్, జయజయ రామ, రామరామ సీత అంటూ ఆధ్యాత్మిక గీతాలతో భక్తుల తన్మయత్వంతో పరవశించి పోయారు. ఉపాసకులు, సేవకులు భక్తుల కు సేవలు అందించటంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు సజావుగా జరిగేలా కృషి చేశారన్నారు. మూడు రోజులగా శివాలయ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా వేమవరం గ్రామం శివనామ స్మరణలతో హోరెత్తింది. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ శుభదినానే ఆల యాన్ని ప్రారంభించాలని బాబా నిర్ణయించారని, ఈ ప్రాంతం మరో కాశీలా, శ్రీశైల పుణ్యక్షేత్రాల వల్లే వెలుగొందనున్నదని సేవకులు ఉగ్గి రాల సీతారామయ్య తెలిపారు. ఎనిమిది ఎకరాల వైశాల్యం గల ఈ ఆలయ ప్రాంతంలో 101అడుగుల రాతి శివలింగం, దాని చుట్టూ కోటి ఒక్క నర్మద బాణాది శివలింగాలు, ఎనిమిది ఎకరాల చుట్టూ రాతి ప్రహరీ, 50 అడుగుల అతి సుందరమైన నందీశ్వరుని విగ్రహం, నాగ సాధువులచే ప్రతిష్ఠించిన బ్రహ్మసూత్రం గల ఐదు వందల సంవత్స రాల పురాతన నల్లరాతి శివలింగం, నిర్మాణంలో ఉన్న 108 శ్రీ చక్రాల మందిరాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కోటి ఒక్క లింగాల శివాలయం నిర్మాణం మరో ఏడాది లోగా పూర్తవుతుందని, దీనితో ఆధ్యాత్మికతతో, అద్భుత కార్యక్రమాలు వెల్లి విరయనున్నాయని సేవ కులు రాజా రామకృష్ణ శర్మ తెలిపారు. ఈ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు రుద్రాక్షను, అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.



భక్తులను ఆకట్టుకుంటున్న 50 అడుగుల నందీశ్వరుడు

పాఠశాల స్థలంలో అక్రమ నిర్మాణం

● ఎన్ని సార్లు హెచ్చరించినా వినని వైసీపీ నాయకుడు

● పట్టించుకోని విద్యాశాఖ, జడ్పీ అధికారులు

● స్పందనలో ఫిర్యాదు చేసిన గ్రామస్థులు



జడ్పీ పాఠశాల స్థలంలో అక్రమ నిర్మాణాన్ని అడ్డుకుంటున్న రెవెన్యూ సిబ్బంది

తాడికొండ, జనవరి 22: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలాన్ని కబ్జా చేసిన వైసీపీ నాయకులు అక్రమంగా నిర్మాణాలు చేపట్ట డానికి సిద్ధమయ్యారు. సోమవారం జడ్పీ పాఠశాల ఆటస్థలంలో పునా దులు తీస్తుండటంతో రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకొని అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయటంతో వైసీపీ నాయకులు వారితో వాగ్వాదానికి దిగారు. ఇప్పటికే రెండు సార్లు సదరు స్థలాన్ని కబ్జా చేయటానికి ప్రయత్నించటంతో రెవెన్యూ సిబ్బంది స్పందించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. స్థలంలో నిర్మాణాలు చేపట్టడానికి పునాదులు తీశారు. కంకర, ఇసుకను తరలించారు. స్థలంలో నిర్మాణాలు చేపడుతామని పట్టుబడుతున్నారు. వైసీపీ నాయకులను రెవెన్యూ సిబ్బంది హెచ్చరిం చిన వారి ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా స్థలాన్ని కబ్జా చేయటానికి ప్రయత్నిస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్న విద్యాశాఖ, జడ్పీ అధికారులు పాఠశాల స్థలం వైపు కన్నెత్తి చూడటంలేదు. అధికార పార్టీ నాయకులకు విద్యాశాఖ, జడ్పీ అధికారులు కొమ్ముకాస్తున్నారనే బహి రంగంగా మాట్లాడుకుంటున్నారు. పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామంలో ఉన్న పాఠశాలకు జిల్లా పరి షత్ హోదా కోసం స్థానిక టీడీపీ నాయకులు ప్రయత్నించారు. పాఠశా లకు జడ్పీ హోదా రావాలి అంటే సుమారు రెండు ఎకరాలు ఆట స్థలం కావాలని విద్యాశాఖ చెప్పటంతో సర్వే 259లోని సముదాయపోరంబోకు లోని సుమారు రెండు ఎకరాల స్థలాన్ని పాఠశాలకు అప్పటి టీడీపీ ప్రభుత్వం కేటాయించింది. దీంతో నిడుముక్కల పాఠశాలకు జడ్పీ పాఠ శాల హోదాను విద్యాశాఖ మంజూరు చేసింది. అయితే స్థానిక టీడీపీ నాయకులు ఆ స్థలాన్ని బాగుచేయించి ప్రహరీ నిర్మించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత జడ్పీ పాఠశాల స్థలాన్ని అక్రమించి ఇళ్ల నిర్మించుకోవాలని వైసీపీ శ్రేణులు ప్రయత్నించారు. కాని టీడీపీ నాయ కులు చాలాసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అంతేకాకుం డా సదరు స్థలం జడ్పీ పాఠశాలకు చెందిన భూమి అని హైకోర్టులో పిటిషన్ వేశారు. ప్రస్తుతం ఆ స్థలం కోర్టు పరిధిలో ఉన్నది. కాని వైసీపీకి చెందిన వారు స్థలాన్ని అక్రమించాలనే ప్రయత్నాలు జరుగు తూనే ఉన్నాయి. ఉన్నతాధికారులు పాఠశాల స్థలం కాపాడాల్సి బాధ్యత ఉన్నదని గ్రామస్థులు కోరుకుంటున్నారు. సోమవారం స్పందనలో కలె క్టర్, ఆర్డీవోలకు నిడుముక్కల గ్రామస్థులు ఫిర్యాదు చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మంగళగిరి సిటీ, జనవరి 22: మంగళగిరి ఎస్ఎస్-2 విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని టౌన్-3 ఫీడర్‌కు సంబంధించి ట్రీ కటింగ్, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు నిమిత్తం సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు డీఈఈ అక్కల సత్యనారాయణ తెలిపారు. వీటీజేఎం డిగ్రీ కళాశాల వెనుక, ఊర్వశీ థియేటర్, న్యూఇండియా హోటల్ ఏరియా, ఇస్లాంపేట ప్రాంతాల్లో ఉద యం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ముగ్గురికి పతకాలు



పతకాలు సాధించిన మహిళా లిఫ్టర్లతో కోచ్ సంధాని

మంగళగిరి, జనవరి 22: తెనాలి పట్టణంలో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు జరిగిన సౌత్ ఇండియా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మంగళగిరి ఫిట్‌జోన్‌లో శిక్షణ పొందుతున్న ముగ్గురు మహిళా లిఫ్టర్లు పతకాలు సాధించినట్టు కోచ్ షేక్ సంధాని తెలిపారు. 57 కిలోల జూనియర్స్ విభాగంలో షేక్ సాదియా అల్‌మాస్ బంగారు పతకం, 84 కిలోల సబ్‌జూనియర్స్ కేటగిరీలో షేక్ షబీనా బంగారు పతకం, 63 కిలోల సీనియర్స్ విభాగంలో పోతాల అంజలి కాంస్య పతకం సాధించగా, సాదియా అల్‌మాస్ జూనియర్స్ స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ సౌత్ ఇండియాలో ద్వితీయ స్థానం, సబ్‌జూనియర్స్ స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ సౌత్ ఇండియాలో ద్వితీయ స్థానం, సబ్‌జూనియర్స్ స్ట్రాంగ్ ఉమెన్ కేటగిరీలో షేక్ షబీనా ద్వితీయ స్థానం సాధించారని చెప్పారు. పతకాలు సాధించిన లిఫ్టర్లను పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సౌత్ ఇండియా ప్రధాన కార్యదర్శి సకల కోటేశ్వ రరావు, ఏపీ కార్యదర్శి సకల సూర్యనారాయణ, అధ్యక్షుడు మద్ది ప్రభాకర్, కె.విజయభాస్కర్, బి.ప్రసాద్, జి.వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు.

అదనపు రుసుం రసీదు లేకుండా ఇసుక తరలింపు

తాడేపల్లి, జనవరి 22: తాడేపల్లి మండలం గుండిమెడ ఇసుక క్వారీ వద్ద బాట చార్జీల అదనపు దందా కొనసాగుతూనే ఉంది. శనివారం నుంచి మరో వంద రూపాయలు బాట చార్జీల పేరిట అదనంగా వాహనదారులు చెల్లించా లంటూ గుత్తేదారులు హుకుం జారీ చేయడంతో వాహనదారులు తమ వాహనా లను నిలిపివేశారు. రూ.475లకు గాను అదనంగా మరో వంద చెల్లించాల్సిందే నని అయితే రసీదు మాత్రం ఇచ్చేది లేదని చెప్పడంతో ఇసుక రవాణా వాహన దారులు, డ్రైవర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో క్వారీ వద్దకు వచ్చిన పలు వాహనదారులు శనివారం ఇసుక తీసుకోకుండా వెళ్లిపోగా కొందరు మా త్రం రసీదులు తీసుకోకుండానే అదనపు రుసుం చెల్లించి ఇసుకను రవాణా చేశారు. అదేమంటే ఈ చార్జీ కూడా వినియోగదారుడి ఖాతాలో వేస్తామని చెప్పి వెళ్లిపో యారు. స్థానిక ఇసుక వాహన యజమానులు తమ వాహనాల ద్వారా ఇసుకను తరలించకుండా నిలిపివేశారు. అదనపు రుసుంనకు రసీదు ఇవ్వాల్సిందేనని గుత్తే దారులు రావాల్సిందేనని డిమాండ్ చేశారు.

ఎస్ఆర్ఎం వర్సిటీ విద్యార్థుల మధ్య ఘర్షణ

మంగళగిరి, జనవరి 22: మంగళగిరి మండలం నీరుకొండ గ్రామంలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థుల మధ్య సోమవారం సాయంత్రం ఘర్షణ జరిగింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని పుర స్కరించుకుని సోమవారం సాయంత్రం తరగతులు ముగిసిన తరువాత ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వెలుపల నీరుకొండ వెళ్లే మార్గంలో విద్యార్థులు కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీపై జూనియర్ ఎన్టీఆర్ ఫోటో లేకపోవడంపై ఓ విద్యార్థి అభ్యంతరం వ్యక్తం చేశాడు. దీనిపై కొద్దిసేపు వాగ్వాదం జరిగి భౌతిక దాడికి దిగారు. ఈలోగా విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఎం వర్సిటీ సెక్యూరిటీ సిబ్బంది హుటాహుటిన అక్కడికి వెళ్లి విద్యార్థులను చెదరగొట్టారు.

రాజధానిలో బంద్‌ను జయప్రదం చేయాలి : సీఐటీయూ రాజధాని డివిజన్ కమిటి

తుళ్లూరు, జనవరి 22: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని 42 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే, ప్రభుత్వం అత్యంత పాశవికంగా పోలీసులతో దాడి చేయించటం, అరెస్టులు చేసి నిర్బంధించటాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బంద్‌ను అమరావతిలో కూడా విజయవంతం చేయాలని సీఐటీయూ రాజ ధాని డివిజన్ కమిటి సోమవారం ఒక ప్రకటనలో కోరింది. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రవి, భాగ్యరాజ్‌లు మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం కర్కశం గా అంగన్‌వాడీలపై వ్యవహరిస్తుందన్నారు. వ్యాపార, వాణిజ్య, వర్తక, కర్షక, వర్గాల వారు, పాఠశాలలు, కళాశాలలు, సినిమా హాల్స్, హోటల్స్ వారు బంద్ కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ స్థలాలకు ఇంటి పన్నులు

● కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న లాం పంచాయతీ కార్యదర్శి

● భూములకు రక్షణ కల్పించాలని స్పందనలో ఫిర్యాదు

తాడికొండ, జనవరి 22: ప్రభుత్వానికి చెందిన స్థలాలకు ఇంటి పన్నులు వేసి భూ కబ్జాదారులకు లాం పంచాయతీ కార్యదర్శి కొమ్ము కాస్తున్నారని టీడీపీ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మహ బూబ్ సుభాని తెలిపారు. లాం గ్రామంలోని కొండ పోరంబోకు, ప్రభు త్వ స్థలాలను ఆక్ర మించుకొని వాటిని విక్రయించి వాటికి పంచా యతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి ఇంటి పన్నులు వేస్తున్నారని సోమ వారం కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా సుభాని మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి గ్రామంలో భూ కబ్జాదారులను ప్రోత్సహిస్తూ కొండ పోరంబోకు స్థలాలను అన్యాక్రాం తం చేస్తు అమాయకులకు విక్రయిస్తున్న వారికి సహరిస్తున్నార న్నారు. పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నిస్తే.. నా పరిపాలన ఇంతే.. మీ ఇష్టం వచ్చింది చేసుకోండి అని దురుసుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. కొండపోరంబోకు స్థలాలను కాపాడాల్సిన పంచాయతీ కార్యదర్శి స్థలా లను కబ్జా చేసి విక్రయిస్తున్న వారికి సహకరించి ఇంటి నిర్మాణాలు పూర్తి కాకుండానే ఇంటి పన్నులు వేసి అవినీతికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో కూడా పంచాయతీ కార్యదర్శిపై స్పందనలో ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ప్రభుత్వానికి చెం దిన భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణ చేపట్టాలని ఉన్న తాధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీలపై పోలీసుల జులుం దుర్మార్గం

● పాతర్ల రమేష్

తాడేపల్లి, జనవరి 22: తమకు జీతాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని 42 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం పోలీసులు జులుం ప్రదర్శించడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. సోమవారం తాడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ అంగన్‌వాడీలపై లాఠా చార్జి చేయడం, ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, పోలీసుస్టేషన్‌లకు తీసుకెళ్లి నిర్బంధించడం దుర్మార్గమన్నారు. అంగన్‌వాడీలు వెంటనే విధుల్లో చేరాలని లేనిచో తొలగిస్తామని ప్రభుత్వం బెదిరిస్తూ ఆదేశాలు జారీ చేయడాన్ని రమేష్ ఖండించారు. ప్రశ్నించేవారిని జగన్ ప్రభుత్వం పోలీసులను అడ్డు పెట్టుకుని అణగదొక్కుతూ తప్పుడు కేసులు బనాయిస్తుంద న్నారు. మరో మూడు నెలల్లో అమరావతి రైతులు చేస్తున్న పోరాటా నికి న్యాయం జరుగుతుందని, అమరావతి ఏకైక రాజధానిగా ఉండా లంటే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. కోడికత్తి శ్రీను కేసులో జగన్‌రెడ్డి ఎందుకు కోర్టుకు వెళ్లడం లేదని రమేష్ ప్రశ్నించారు. శ్రీను తల్లి నిరాహార దీక్ష చేస్తుంటే పోలీసులు దీక్షను భగ్నం చేయడం సరికాదన్నారు.

నియంతృత్వ పోకడ సరికాదు

● సీపీఎం జిల్లా నాయకుడు కాకుమాను నాగేశ్వరరావు

పెదనందిపాడు, జనవరి 22: ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులను తొలగి స్తూ ఉత్తర్వులు జారీచేయడం నియంతృత్వ పోకడలకు అద్దం పడుతుందని సీపీఎం జిల్లా నాయకుడు కాకుమాను నాగేశ్వరరావు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ 42 రోజులుగా సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసనలు చేపటడుతుంటే ప్రభుత్వం చర్చలకు పిలిచి ఎలాంటి స్పష్ట మైన హామీలు ఇవ్వకుండా, సమ్మె విరమించకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడడం హేయమైన చర్యన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల విషయంలో తప్పు చేయకుంటే అంగన్‌వాడీ లు తలపెట్టిన సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని అదనపు బలగాల తో అడ్డుకోవడం ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈనెల 24న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చినట్లు, ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వైసీపీ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మంగళగిరి

మంగళగిరి, జనవరి 22: వైసీపీ ఆధ్వర్యంలో సోమవారం నుంచి గుడ్ మార్నింగ్ మంగళగిరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలిరోజు ఉదయం ఆత్మకూరు గ్రామ పరిధిలోని టేకు తోటలో వైసీపీ నేతలు పర్యటించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసీపీ ఇన్ చార్జి గంజి చిరంజీవి మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రజలకు జరి గిన మేలు, సంక్షేమం, అభివృద్ధిని గురించి వివరిస్తూ ప్రజా సమస్యల ను తెలుసుకునేందుకు గుడ్ మార్నింగ్ మంగళగిరిని ప్రారంభించి నట్టు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గుంటూరు సిటీ వార్తలు

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

● కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ● స్పందనలో 213 అర్జీల స్వీకరణ

గుంటూరు (తూర్పు), జనవరి22: స్పందనలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎం వేణుగోపాలరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందనలో జేసీ రాజకుమారి, డీఆర్వో చంద్రశేకరరావు, స్పెషల్ డిప్యూ టీ కలెక్టర్లు రవీంద్రరావు, ఆర్డీవో పీ.శ్రీకర్‌తో కలసి కలెక్టర్ 213 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ, హౌసింగ్ పీడీలు హరిహరనాథ్, వేణుగోపాల్, డీఎంహెచ్‌వో విజయలక్ష్మీ, డీఎస్‌వో కోమలిపద్మ, తదితరులు పాల్గొన్నారు.



అర్జీలను స్వీకలిస్తున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, జేసీ రాజకుమారి తదితరులు

పొలాన్ని ఆక్రమించుకుని అమ్ముతున్నారు..

ప్రత్తిపాడు మండలం, ఈదులపాలెంలో సర్వేనెం. 17లో మా కుటుం బానికి 5 ఎకరాల పొలాన్ని కొందరు ఆక్రమించుకొని సెంటు రూ.10 వేలు చొప్పున అమ్ముతున్నారని స్థానికపాతగుంటూరు, మారుతినగర్‌కు చెందిన షేక్ హానిఫ్ స్పందనలో ఫిర్యాదుచేశారు. దీనిపై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఫిర్యాదు చేసినందుకు గాను అక్రమణదారులు తమపై కర్రలతో దాడిచేశారన్నారు.ఈ విషయాన్ని సీఎం జగన్‌ను కలిసి చెప్పామని, అలాగే జగనన్న చెబుదాం, స్పందన లోనూ అనేకమార్లు ఫిర్యాదుచేసినా ఎవరూ పట్టించుకో లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆక్రమణవెనుక స్థానికరెవెన్యూ అధికారుల హస్తం ఉందని, దీనిపై విచారణ జరిపి, తగు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

పరిహారం అడిగితే నో బడ్జెట్ అంటున్నారు..

2022లో ఫిరంగిపురం రైల్వేస్టేషన్లో విధులు నిర్వహించే సమ యంలో తనపై కొదరు దాడిచేసిన ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారని, దీంతో తక్షణ పరిహారం కింద తనకు రూ.50 వేలు ఇచ్చారని, కానీ మిగిలిన రూ.1,50,000 ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారని రాజు పాలెం మండలం, ముక్కపాడు గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి మాదిగ నెట్టి వేంకటేశ్వర్లు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఆయా అధికారులను సంప్రదించగా 'అంత తొందరేంటి'అని కలెక్టరేట్, సీ-సెక్షన్‌లో విధులు నిర్వహించే ఉద్యోగులు దురుసుగా సమాధానం చెబుతున్నారని, పైగా నిధులులేవంటూ మాట్లాడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

పట్టా ఉంచండి.. స్థలం తర్వాత ఇస్తామంటున్నారు

2021లో జగనన్న ఇంటి పథకంలో భాగంగా లబ్ధిదారుల జాబితాలో నా పేరు ఉందనిచెప్పి పట్టా ఇచ్చారని, కానీ స్థలం ఎక్కడా అని అడి గితే తర్వాత చూద్దామని అధికారులు చెబుతున్నారని స్థానిక చుట్టు గుంట, హనుమాన్‌నగర్‌కు చెందిన పట్నంశెట్టి ఉష అనే మహిళ స్పందనలో వినతిపత్రం అందజేశారు. ఈ మధ్యనే రూరల్‌మండలం, పొత్తూరులో 72 నెంబరుతో ప్లాటును కేటాయించామని అధికారులు చెప్పి, ఆ తర్వాత ఈ స్థలం మీది కాదని, వేరేవారికి కేటాయించామని, స్థలం చూపేవరకు పట్టా మీదగ్గరే ఉంచండి అని చెప్పి వెళ్లిపోయారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

జగనన్న ఇళ్ల పథకంలో మా పేర్లు తొలగించారు ..

జగనన్న ఇళ్లపథకం కింద పేరచర్ల లే అవుట్‌లో మాకు స్థలాలు కేటా యించారని, కానీ ఇంటి నిర్మాణాల అర్హుల జాబితాలో మాపేర్లు లేకుండా చేసారని స్థానిక కంకరగుంట ప్రాంతానికి చెందిన బత్తులశాంతి, బత్తుల భాగ్యమ్మ, బత్తుల మౌనిక, జాన్‌మెల్బా, అనే మహిళలు స్పందనలో ఫిర్యాదు చేశారు. స్థానిక సచివాలయ ఉద్యోగులను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంటికి వెళ్లే దారిని ఆక్రమించి గోడ నిర్మించారు...

తనఇంటికి వెళ్లడానికి ఏర్పాటు చేసుకున్న దారిని కొంతమంది ఆక్ర మించి అడ్డుగా గోడ నిర్మించారని తాడికొండ మండలం, లాం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్‌బీ ఫిర్యాదు చేశారు. దీనిపై పంచాయితీ అధికారు లను కలసి సర్వేచేయాలని దరఖాస్తు చేసుకున్నా పట్టించుకోవడం లేదని వాపోయింది. పైగా తనపై దాడులకు దిగుతున్నారని ఫిర్యాదు చేశారు.

జీఎంసీ స్పందనకు 37 ఫిర్యాదులు

● కమిషనర్ కీర్తి చేకూరి



అర్జీలను పరిశీలిస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు(కార్పొరేషన్), జనవరి 22 : స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ హాల్లో సోమవారం స్పందన కార్యక్రమంనకు 37 ఫిర్యాదులు అందాయని కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 10, ఇంజినీరింగ్ 17, రెవెన్యూ3, ప్రజారోగ్యం5, ఉపాసెల్ 1, అకౌంట్స్ విభాగానికి 1 ఫిర్యాదు అందాయని, ఆయా ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించి నట్లు కమిషన్ తెలిపారు. స్పందనలో ప్రజల నుండి అందే ఫిర్యాదులను కేటగిరి వారిగా విభజించి, నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని, అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాదిపతే నేరుగా పరిశీలించాలని నగర కమిషనర్ కీర్తిచేకూరి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, డిప్యూటీ కమిషనర్లు సీహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్ఈ(ఎఫ్ఎసి) సుందర్రా మిరెడ్డి, సిటిప్లానర్ ప్రదీప్ కుమార్, సీఎంహెచ్ డాక్టర్ డి.ఆషా, ఉపా సెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, డీసీపీలు, ఏసీపీలు, ఈఈలు, ఆర్వోలు, సూపరింటెడెంట్లు పాల్గొన్నారు.

ఇంటింటా చెత్త సేకరణ నూరు శాతం జరగాలి

నగరంలో పారిశుధ్య పనుల్లో జాప్యం లేకుండా వార్డ్ సచివాలయాల వారిగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ చాంబర్‌లో ప్రజారోగ్య విభాగ, ఇంజినీరింగ్ అధికారులతో నగరంలో పారిశుధ్య పనులు, ఇంటింటి చెత్త సేకరణ, తరలింపులపై సమీక్షా నిర్వహించారు.

కార్మికుల కుటుంబాలకు

అండగా ఉంటాం

గుంటూరు(కార్పొరేషన్),జనవరి 22: నగరపాలక సంస్థ కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని, కార్మికులకు అందాల్సిన పరిహారాలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రజారోగ్య శాఖ సీనియర్ అసిస్టెంట్, సూపరింటెడెంట్ లకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని నగరకమిషనర్ కీర్తిచేకూరి తెలిపారు. ఇటీవల మరణించిన ప్రజారోగ్య, ఇంజినీరింగ్ విభాగ కార్మికుల కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా డిడిలను సోమవారం కమిషనర్ చాంబర్‌లో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రజారోగ్య కార్మికులు కగ్గా నాగేశ్వరరావు కుటుంబసభ్యులకు ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షలు అందించాల్సి ఉందని, అయితే ఆయన మృతిని సాధారణ మరణంగా ఫైల్ సిద్ధంచేసిన ప్రజారోగ్యవిభాగ సీనియర్ అసిస్టెంట్ పి.వెంకట్రావు, సూపరిండెంట్ పి.నవ్రత్ కుమార్‌లకు షోకాజ్ నోటీసు జారీచేయాలని ఆదేశించారు. కార్మికులకు న్యాయంగా అందాల్సిన పరిహారాల చెల్లింపులో అధికారులు జాప్యం, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషన్ కీర్తి చేకూరి హెచ్చరించారు.

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

అంగన్‌వాడీలపై ప్రభుత్వ వైఖరి దుర్మార్గం

● రేపు బంద్‌కు పిలుపునిచ్చిన కార్మిక సంఘాలు

మంగళగిరి సిటీ, జనవరి 22: అంగన్‌వాడీలపై వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండకు నిరసనగా ఈ నెల 24వ తేదీన రాష్ట్ర బంద్‌కు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు సోమవారం సాయంత్రం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో అఖిలపక్ష కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు సమావేశమై బంద్ నిర్వహణపై చర్చించారు. పలువురు నేతలు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. పోలీసులతో దాడులు చేయించి, అక్రమంగా అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 24వ తేదీన మంగళ గిరి పట్టణంలో జరిగే బంద్‌కు వర్తక, వ్యాపార, వాణిజ్య సంఘాలు, విద్యా సంస్థలు, సినిమా హాళ్లు, హోటళ్ల వారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీ ఎన్ టీ య ూ సీ నేతలు గోవాడ దుర్గారావు, విన్నకోట శ్రీనివాస రావు, వాకా మాధవరావు, షేక్ సుభానీ, సీఐటీయూ నేతలు ఎస్ఎస్ చెంగయ్య, వీసం జవహర్‌లాల్, జేవీ రాఘవులు, టీ.శ్రీరాములు, పీ.బాలకృష్ణ, ఏఐటీయూసీ నేతలు పీ.నాగేశ్వరరావు, సత్యనారాయణ, బీ.శ్రీనివాసరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు సంకా బాలాజీగుప్తా, వీసం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

సీఎం క్యాంపు కార్యాలయం వద్ద సీఐటీయూ నిరసన

● నాయకులు, అంగన్‌వాడీలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

తాడేపల్లి టౌన్, జనవరి 22: అంగన్‌వాడీలకు మద్దతుగా సీఎంకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళుతున్న సీఐటీయూ నాయకులను పోలీసులు అడ్డుకున్నా రు. సుందరయ్యనగర్ వైపు నుంచి సీఎం క్యాంపు కార్యా లయం వైపు ప్రదర్శనగా వ స్తున్న నాయకులను పో లీసులు బలవంతంగా వ్యాను ల్లోకి ఎక్కించి దుగ్గిరాల పోలీసుస్టేషన్‌కు తరలించారు. పోలీసుల చర్యలను సీఐటీయూ నేత వేముల దుర్గారావు ఖండిస్తూ అంగన్ వాడీలకు మద్దతుగా సంతకాలు సేకరించి జగనన్నకు చెబుదాం అని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళుతుంటే పోలీసు లు అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ సందర్భంగా స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. 20 మంది నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో వేముల దుర్గా రావు, బర్నబాస్, బూరుగ వెంకటేశ్వర్లు, కొట్టే కరుణాకర్, విజయభాస్కరరెడ్డి, తదితరులు ఉన్నారు.



కాజ టోల్‌ప్లాజా వద్ద పోలీసుల అదుపులో అంగన్‌వాడీలు



సీఐటీయూ నేతలను అడ్డుకుంటున్న పోలీసులు

అంగన్‌వాడీల అరెస్టు... నిర్బంధం

మంగళగిరి సిటీ, జనవరి 22: అంగన్‌వాడీలు చలో విజయవాడకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో మంగళగిరి మండల పరిధిలోని కాజ టోల్‌ప్లాజా వద్ద పోలీ సులు విస్తృత తనిఖీలు చేపట్టారు. సోమవారం వేకువజాము నుంచే పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. వివిధ జిల్లాల నుంచి వస్తున్న అంగన్‌వాడీలను టోల్‌ప్లాజా వద్ద అదుపులోకి తీసుకుని మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. టోల్‌ప్లాజా, ఎన్నారై వైజంక్షన్, ఆత్మకూరు తది తర ప్రాంతాల్లో అనుమానం వచ్చిన వారిని నిలువరించి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఆదివారం రాత్రి నిడమర్రు గ్రామానికి చెందిన సీఐటీయూ నేత ఎం.భాగ్యరాజును మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్టు చేశారు.

ఉద్యోగాలు పోతాయనే భయంతో..

ప్రత్తిపాడు, జనవరి 22: ప్రభుత్వం తీరుతో తీవ్ర ఆవేదనకు గురైన అంగ న్‌వాడీలు గత్యంతరం లేని పరిస్థితుల్లో విధుల్లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యా రు. తమ కనీస కోర్కెల కోసం చేస్తున్న ఉద్యమాన్ని నీరు గార్చడమే కాకుం డా చివరికి విధులకు హాజరుకాని వారి ఉద్యోగాలు తీసివేయడానికి కూడా సిద్ధపడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అంగన్‌వాడీ కార్యకర్తల్లో తీ వ్ర ఆగ్రహాన్ని తెప్పించాయి. ఆగ్రహాన్ని ఆవేదనను గుండెల్లోనే దిగమింగు కుని కొంత మంది విధులకు హాజరవుతున్నట్లు స్థానిక సీడీపీవో కార్యాల యంలో లెటర్లు అందజేశారు. నియోజకవర్గస్థాయిలో ఉన్న ప్రత్తిపాడు ప్రా జెక్టులో 223 మంది వర్కర్స్ ఉండగా అందులో 158 మంది, 217 మంది వ ర్కర్లకు గాను 149 మంది మంది విధులకు హాజరవుతున్నారు. అయితే వర కర్స్ 64, హెల్పర్స్ 68 మంది రాత్రి వరకు కూడా రిపోర్టు చేయలేదు. అయి తే వాట్సప్‌లో అయినా తమకు విధులకు జాయిన్ అవుతున్నట్లు రిపోర్టు ఇ చ్చిన వారిని వదిలేసి మిగిలిన వారిని తొలగిస్తున్నట్లు మంగళవారం వారికి నోటీసులు పంపుతామని సీడీపీవో సుజాతాదేవి తెలిపారు.

ప్రాతూరు రోడ్డులో సీఐటీయూ, ప్రజా సంఘాల నేతల అరెస్టు



ప్రాతూరు రోడ్డులో సీపీఎం నేత వెంకటరెడ్డిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

తాడేపల్లి, జనవరి 22: ప్రజా సమస్యలు జగనన్నకు చెప్పేందుకు ఆయా కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో కార్మిక, ప్రజా సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేయడం అప్రజా స్వామికమని సీపీఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం ఎంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు బైపాస్ రోడ్డు వద్ద సీఐటీయూ ప్రజాసంఘాల నేతలు జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో జాతీయ రహదారి వద్ద నిరసన చేస్తున్న నేతలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కుంచనపల్లి సీపీఎం కార్యకర్త మద్దూరి ఏసుదాసు చెవికి గాయమై రక్తస్రావమైంది. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోవడం దుర్మార్గమ న్నారు. అనంతరం నేతలు, కార్యకర్తల ను దుగ్గిరాల పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో సీపీఎం నేతలు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, అమ్మిశెట్టి రంగారావు, కొట్టే కరుణాకర్, బొప్పన గోపాలరావు, గోపాళం శంకరరావు, సుబ్బారావు, ఏసుదాసు, పాములు, తదితరులు ఉన్నారు.



జన్మదిన శుభాకాంక్షలు
తెలుగు ప్రజల సంక్షేమమే పరమావధిగా భావించి
తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ...
అమరావతి ప్రజా రాజధాని కోసం నిరంతరం శ్రమిస్తూ
తెలుగుదేశం పార్టీని నిత్యం నూతన తేజంతో
నడిపిస్తున్న యువ కిశోరం, టిడిపి జాతీయ
ప్రధాన కార్యదర్శి, మాకు అత్యంత ఆత్మీయులు
శ్రీ నారా లోకేష్ గారికి
హృదయపూర్వక జన్మదిన
శుభాకాంక్షలు
డా॥ నిమ్మల పవన్‌కుమార్
మేనేజింగ్ డైరెక్టర్ : ప్రజా వైద్యశాల, గుజ్జనగుండ్ల, గుంటూరు
తెలుగుదేశం పార్టీ యువ నాయకులు
తెలుగుదేశం పార్టీ
బిసి విభాగం
డా॥ నిమ్మల శేషయ్య
ఫౌండర్ & ఛైర్మన్ : ప్రజా వైద్యశాల
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి. సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం


జన్మదిన శుభాకాంక్షలు
తెలుగుదేశం పార్టీ
తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం
కృషిచేస్తున్న యంగ్ & డైనమిక్ లీడర్
శ్రీ నారా లోకేష్ గారికి
ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు....
మీరు నిండు నూరేళ్ళూ ఆయురారోగ్యాలతో
ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని
మనసారా ఆకాంక్షిస్తూ...
శ్రీ నారా లోకేష్ గారు
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి
కొమ్మారెడ్డి కిరణ్
తెలుగుదేశం పార్టీ నాయకులు. మంగళగిరి
మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు


భావితరాల భవిష్యత్తుకు ఆశాజ్యోతి
యువనాయకుడు, అవిశ్రాంత పోరాట యోధుడు
గౌ॥ శ్రీ నారా లోకేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
మీ
కనపర్తి శ్రీనివాసరావు
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు
నందిగామ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు


VOTE FOR TELUGU DESAM
Happy Birthday
Boss
కన్నా లక్ష్మీనారాయణ
మాజీ మంత్రి వర్యులు,టి.డి.పి.ఇన్‌చార్జ్-సత్తెనపల్లి
తాతకుతగ్గ సేవాగుణం
తండ్రితగ్గ తెలివితేటలు విజనరీ
విజన్‌తో సానపట్టిన మా సారథి
నారా లోకేష్ గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
సయ్యద్ నిజాం
టి.డి.పి. యువనాయకులు-బాపట్ల
టి.డి.పి నాయకులు, కార్యకర్తలు
బాపట్ల


జన్మదిన
శుభాకాంక్షలు
తెలుగుదేశం పార్టీ
తెలుగు ప్రజల సంక్షేమమే
పరమావధిగా భావించి
తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ...
నిరంతరం శ్రమిస్తూ తెలుగుదేశం
పార్టీని నిత్యం నూతన తేజంతో
నడిపిస్తున్న యువ కిషోరం,
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి
శ్రీ నారా లోకేష్ గారికి
హృదయపూర్వక జన్మదిన
శుభాకాంక్షలు తెలియజేస్తూ...
వారు మరెన్నో పుట్టినరోజులు
జరుపుకోవాలని మనస్ఫూర్తిగా
ఆకాంక్షిస్తూ....
శ్రీ నారా లోకేష్ గారు
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
Dr. తోకల రాజవర్ధనరావు
MSc, PhD
తాడికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు
మీ
తాడికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ
నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



ఆలయాల్లో శ్రీరామ సంకీర్తనలు.. ప్రత్యేక పూజలు

● రామనామ జపంతో మర్మోగిన గ్రామాలు

మంగళగిరి సిటీ, జనవరి 22: అయోధ్యలో దివ్య బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరిగిన సందర్భంగా సోమవారం మంగళగిరి పట్టణ, మండల పరిధిలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత మంగళగిరి సీతారామస్వామి కోవెలలో ఛత్రపతి శివాజీ యూత్, హిందూ సంఘాలు, భక్త బృందాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి హాస్పేస్‌కట్ట, మిద్దె సెంటరు, మెయిన్ బజారు మీదుగా నృసింహాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గారపు శ్రీనివాస రావు, పంచుమర్తి చిన్నారు. జగ్గారపు రాము, కాంద్రు భానుకిషోర్, నక్కా శంకర్, నంబూరి వంశీ, జగ్గారపు సాంబశివరావు, కొండా నవనీత్ కృష్ణారెడ్డి, తుల్లిమిల్లి శ్రీనివాసరావు, కోవెలకారు రాకేష్, కొక్కిరాల యశోదకృష్ణ, మొండి వీరబాబు తదితరులు పాల్గొన్నారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా పెదవడ్లపూడిలోని భగవాన్ శ్రీసత్యషిరిడీ సాయి బాబా మందిరంలో సోమవారం శ్రీరాముని భజన సంకీర్తనలను ఆలపించారు. ప్రాణప్రతిష్ఠ ఉత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.

మంగళగిరి, జనవరి 22: అయోధ్యలో బాలరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా మంగళగిరి మెట్ల మార్గంలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో శివ భజన భక్త బృందం ఆధ్వర్యంలో సంకీర్తనలు ఆలపించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ గావించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి సంకీర్తనలు ఆలపించారు.

తాడేపల్లి, జనవరి 22: అయోధ్యలో బాలరాముల వారి విగ్రహావిష్కరణ సందర్భంగా తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామంలో శ్రీరాముల వారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ట్రాక్టర్‌పై అలంకరించిన శ్రీరాముల వారి ఉత్సవ విగ్రహాలను ఉంచి, గ్రామంలోని వీధుల్లో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు వీరిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా విరాళాలతో అన్నదానం

తాడేపల్లి, జనవరి 22: ఎంటీఎంసీ పరిధిలోని పెనుమాక తూర్పు వీధి రామాలయంలో శ్రీసీతారాముల వారి కల్యాణం నిర్వహించారు. సుమారు 3500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీరామసంకీర్తనలు ఆలపించి అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు కళ్లం శివగోవిందరెడ్డి, కళ్లం రాజశేఖర్‌రెడ్డి, కుర్రే విజయభాస్కరరెడ్డి, మేకా శివప్రసాద్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, నరేష్‌రెడ్డి, మేకా శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పెనుమాక శ్రీవైష్ణవ మహాదివ్య క్షేత్రంలో నూతన యాగశాలను ప్రారంభించి శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.

దుగ్గిరాల, జనవరి 20: దుగ్గిరాలలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఎల్ఈడీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఉదయం మహిళలు హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమా మహేశ్వరరావు, జిల్లా మాజీకార్యదర్శి కొంగర జోగేంద్రప్రసాద్, కోనేరు మల్లికార్జునప్రసాద్, పలువురు మహిళలు పాల్గొన్నారు. వీర్లపాలెం రామాలయంలో జరిగిన కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. రామ్‌నగర్‌లో శ్రీరాముని శోభాయాత్రను చుండూరు ఉమా మహేశ్వరరావు ప్రారంభించారు.


పెదవడ్లపూడి సాయి మందిరంలో సంకీర్తనలు ఆలపిస్తున్న భక్తులు


దుగ్గిరాల రామ్‌నగర్‌లో శోభాయాత్రను ప్రారంభిస్తున్న చుండూరు ఉమామహేశ్వరరావు

పెదనందిపాడు, జనవరి 22 : పెదనందిపాడు కోదండరామాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు, భజన సమాజాల వారు, కమిటీ సభ్యులు, భక్తులు పెద్దసంఖ్యలో స్వామి వారి విగ్రహాలను చేతబూని జైశ్రీరామ్, రామనామ సంకీర్తనలతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు వార్లుపోసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు స్వామికి సీతారామ లక్ష్మణ హనుమత్ స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు.

మోదీ పేరు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుంది : అబ్దుల్ ఖుద్దూస్

కాకుమాను, జనవరి 22: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేరు సువర్ణ అక్షరాలతో లిఖించపడుతుందని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖుద్దూస్ అన్నారు. కాకుమానులో సోమవారం అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా మిఠాయిలు పంచి బాణాసంచా కాల్చి తమ సంతోషాన్ని స్థానికులతో కలసి పంచుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ ఖుద్దూస్ మాట్లాడుతూ మతాలలకు అతీతంగా అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ఠలో పాలు పంచుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీధర్, స్థానిక చెన్నకేశవ స్వామి అర్చకులు ప్రేమకుమార్, వివిధ పార్టీల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

● అయోధ్య బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా మండల వ్యాప్తంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిగాయి. కాకుమానులోని కోదండ రామాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ, రామాయణ పారాయణం చేశారు. అప్పాపురం వేణుగోపాలస్వామి ఆలయంలో, బోడిపాలెం కృష్ణ మందిరం, చిన్నలింగాయపాలెం రామాలయం తదితర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పెదనందిపాడు శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

నియోజకవర్గంలో ఓటర్లు 2,64,156

● గతం కంటే 13,909 మంది పెరిగిన ఓటర్లు

ప్రత్తిపాడు, జనవరి 22: ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఓటర్ల తుది జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించి 264156 మంది ఓటర్లు నమోదయ్యారు. అందులో పురుషులు 1,27,634 మంది కాగా, స్త్రీలు 1,36,494 మంది, ట్రాన్స్‌జండర్ 28 మంది నమోదయ్యారు. పురుషుల కన్నా స్త్రీలు 8860 మంది అధికంగా ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 2,50,247 మంది ఓటర్లు ఉన్నారు. గతం కంటే 13,909 మంది ఓటర్లు అధికంగా పెరిగారు.

519వ రోజుకు చేరిన అన్న క్యాంటిన్ సేవలు

తాడేపల్లి టౌన్, జనవరి 22: తాడేపల్లి పట్టణం నులకపేటలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్ వద్ద 519వ రోజు సోమవారం భోజనం అందజేశారు. నారా లోకేశ్ జన్మదిన వారోత్సవాలు సందర్భంగా కంది చంద్రశేఖరరావు (డెంకాడ మండలం, నెల్లిమర్ల నియోజకవర్గం) సహకారంతో అన్న క్యాంటిన్ వద్ద పేదలకు భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.







శ్రీ నారా లోకేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
తెలుగు రాష్ట్రాల్లో
ఎక్కడ కష్టం ఉన్నా
నేను ఉన్నాను అంటూ
ముందుండి వారికి భరోసా
ఇస్తున్న యంగ్ & డైనమిక్ లీడర్,
యువనేత, తెలుగుదేశం పార్టీ
జాతీయ ప్రధాన కార్యదర్శి
శ్రీ నారా లోకేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
ఉయ్యూరు శ్రీనివాస్
గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు
Ph : +91 8978612144; WhatsApp: +1 7035992430, www.vuyyurusrinivas.com
NTR FANS-USA

నేడు టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

తుళ్లూరు, జనవరి 22: టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో హైకోర్టు సమీపంలో నేలపాడు రెవెన్యూ పరిధిలో నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెనాయుడు శిబిరాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలకు హాజరు కావాలి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా తుళ్లూరులో మంగళవారం జరిగే వేడుకలకు యువత, టీడీపీ కార్యకర్తలు, నాయకులు అధికసంఖ్యలో హాజరుకావాలని టీడీపీ మండల అధ్యక్షుడు ధనేకుల వెంకట సుబ్బారావు, యువత అధ్యక్షుడు మూల్పూరి నరేష్, బాలయ్య యువసేన అధ్యక్షుడు నెలకుదిటి చందు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.



ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్న ప్రభుత్వాలు

తాడికొండ, జనవరి 22: మూడు రాజధానులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వందవైఖరి అవలంబిస్తున్నాయని రైతులు, మహిళలు విమర్శించారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా, రాజధాని రైతులకు మద్దతుగా, బిల్డ్ అమరావతి పేరిట తాడికొండలో రైతులు, మహిళలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ ధాని ఉద్యమం ప్రారంభమై 1497 రోజులు అవుతున్న ఉద్యమం చేస్తున్న రైతులను, మహిళలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరామర్శించిన పాపాన పోలేదన్నారు. సుమారు 250 మంది రైతులు, రైతు కూలీలు మరణించినా వారి కుటుంబసభ్యులను రాష్ట్ర ప్రభుత్వం పరామర్శించి భరోసా కల్పించాలని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి రాజకీయ శక్తులకు సీఎం జగన్మోహన్‌రెడ్డి వంతపాడుతున్నారని విమర్శించారు. మూడు రాజధానుల ప్రకటనను వెనక్కు తీసుకునే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.


తాడికొండలో నిరసనలు వ్యక్తం చేస్తున్న మహిళలు, రైతులు

చేతికి సంకెళ్లతో అంగన్‌వాడీల నిరసన

మంగళగిరి సిటీ, జనవరి 22: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి 42వ రోజుకు చేరుకుంది. మంగళగిరి అంబేడ్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో అంగన్‌వాడీలు చేతికి సంకెళ్లు ధరించి రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించి, వేతనాలు పెంచే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ.బాలకృష్ణ, అంగన్‌వాడీ యూనియన్ నేతలు హేమలత, మేరీ రోజమ్మ, భూలక్ష్మి, ఉషారాణి, తేరేజమ్మ తదితరులు పాల్గొన్నారు.


చేతికి సంకెళ్లు ధరించి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ట్రేడ్ యూనియన్ నేతల అరెస్టు

అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా సోమవారం జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమానికి యూనియన్ పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై పలువురు నేతలను ముందస్తుగా అరెస్టు చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సీఐటీయూ జిల్లా నేత ఎస్ఎస్ చెంగయ్య లను సోమవారం ఉదయం అరెస్టు చేసి పట్టణ పోలీసుస్టేషన్‌లో నిర్బంధించారు.



నారా లోకేశ్‌కు ఎమ్మెల్యే శ్రీదేవి శుభాకాంక్షలు

తాడికొండ, జనవరి 22: తెలుగుయూత్ ఐకాన్, జనాకర్షణ కలిగిన నేత టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అని తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే మాట్లాడారు. తాత, తండ్రి పేరు ప్రతిష్టలు ఏమాత్రం మసకబారనీయకుండా తనదైన శైలిలో హుందాతనంతో కూడిన రాజకీయాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక పేజీలను నారా లోకేశ్ సృష్టించుకున్నారని కొనియాడారు.

నేడు జయహో బీసీ సభ

కాకుమాను, జనవరి 23: కాకుమానులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా జయహో బీసీ సభ జరుగుతుందని మండల నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బూర్ల రామాంజనేయులు, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తదితరులు హాజరవుతారని తెలిపారు. టీడీపీ, జనసేన నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మూడో దశకు చేరిన మంగళగిరి ప్రీమియర్ లీగ్

మంగళగిరి సిటీ, జనవరి 22: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరి బైపాస్ రోడ్డు వెంబడి బోగి ఎస్టేట్స్‌లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 పోటీలు సోమ వారం నుంచి మూడో దశకు చేరుకున్నాయి. 14వ రోజు పది జట్ల మధ్య ఐదు మ్యాచ్‌లు జరిగాయి. ఈమని జట్టుపై రాజు సీసీ, సూపర్‌కింగ్స్ జట్టుపై లోకల్ ఎలెవన్, కేబీసీ యూత్ జట్టుపై ఆంధ్ర బుల్లెట్స్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జూనియర్స్ జట్టుపై అన్‌స్టాపబుల్ క్రికెటర్స్, పెనుమాక వారియర్స్ జట్టుపై సీహెచ్‌వి పాలెం అంబేద్కర్ యూత్ జట్టు గెలుపొందాయి. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్ సహకారంతో రూ.2 వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసాపత్రాలు అందజేశారు. విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ.2 లక్షలను తెలుగు మహిళ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మాలపాటి పుల్లయ్య చౌదరి, ద్వితీయ బహుమతిగా రూ.లక్షను టీడీపీ నేత ఇట్టా పెంచలయ్య, తృతీయ బహుమతిగా రూ.50 వేలను ఎర్రబాలెం గ్రామ టీడీపీ కమిటీ సహకారంతో అందించనున్నారు.



క్రీడాకారుడికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేస్తున్న టీడీపీ నేతలు

పాములపాడు ఉర్దూ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

తాడికొండ, జనవరి 22: మండలపరిధిలోని పాములపాడు గ్రామంలోని ఉర్దూ పాఠశాలలను ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసీం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టికలు, చదువులో విద్యార్థుల సామర్థ్యాలు, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఐటీ కార్డులు, ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో వివిధ ఉర్దూ కవులు, జాతీయ నాయకుల చిత్రపటాలను తీర్చిదిద్దడం హర్షణీయం అన్నారు. విద్యార్థులు సమయపాలన పాటించాలన్నారు. ఉపాధ్యాయులు వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించటం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ గౌస్, ఉపాధ్యాయులు ఎండీ ఇబ్రహీం ఖలీలుల్లా పాల్గొన్నారు.


విద్యార్థులకు ఐడీ కార్డులు, ప్రోగ్రెస్ కార్డులను అందజేసిన ఎండీ ఖాసీం







అంగన్‌వాడీల అక్రమ అరెస్టు దుర్మార్గం

● మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



కొల్లిపర మండలం తూములూరులో పాదయాత్ర చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి

కొల్లిపర, జనవరి 22: అంగన్‌వాడీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా అర్ధరాత్రి సమయంలో వారిని అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం మాజీమంత్రి ఆలపాటి ప్రజాయాత్రలో భాగంగా మండల పరిధిలోని తూములూరు, యాదవపాలెం, క్రిస్టియన్‌పాలెం, చింతలపాలెం, బొమ్మువానిపాలెం గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఒక్క రూపాయి కూడా పెంచకుండా అసత్యాలతో కాలం గడుపుతున్న ముఖ్యమంత్రి జగన్ అని విమర్శించారు. జగన్ మొండివైఖరితో మహిళలు పోరాటం చేస్తున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. జగన్‌పాలనలో పేదవాడు మరింత పేదవాడుగా మారినట్లు తెలిపారు. గ్రామ, పట్టణాల్లో ఎక్కడా అభివృద్ధి, సంక్షేమం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలను అన్నివిధాలా మోసం చేస్తున్నట్లు తెలిపారు. జగన్ మోసపూరిత మాటలను ప్రజలందరూ గమనించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు ఆళ్ళ వీరారెడ్డి, కొల్లి కోటిరెడ్డి, చాగంటి నారాయణరెడ్డి, దాసరి నరసయ్య, చాగంటి సుబ్బారెడ్డి, బొల్లు యోగానందచటర్జీ, ఎం.దావీదు, బొంతు చంద్రిక, వి.రమేష్‌రెడ్డి, తాతా అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బుర్రిపాలెంలో ఆంధ్రా హాస్పటల్ హెల్త్‌క్యాంపు



చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న ఆంధ్రా హాస్పటల్ వైద్యులు

తెనాలి రూరల్, జనవరి 22: సినీ నటుడు మహేష్ బాబు దత్తతగ్రామమైన బుర్రిపాలెంలో మహేష్ బాబు సతీమణి నమ్రతశిరోద్కర్ జన్మదినంను పురస్కరించుకుని మెగా హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు ఆంధ్ర హాస్పటల్ డైరెక్టర్, పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ పి.వీ రామారావు చెప్పారు. సోమవారం విజయవాడ ఆంధ్రహాస్పటల్ సౌజన్యంతో మల్టీస్పెషాలిటీ క్యాంపు నిర్వహించారు. శ్వాసకోస వ్యాధులు, గుండె, చెవి, ముక్కు, గొంతు, జనరల్, ఆర్థో విభాగాల వైద్యులు క్యాంపులో పాల్గొని వైద్యపరీక్షలు నిర్వహిచారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందించారు. ఈ క్యాంపులో 154మందికి వైద్యసాయం అందించినట్లు డాక్టర్ పీవీ రామారావు తెలిపారు. ఇప్పటివరకూ గత ఎనిమిది సంవత్సరాల్లో మహేష్‌బాబు సహకారంతో 38క్యాంపులు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ హెల్త్‌క్యాంపులో డాక్టర్ పవన్, డాక్టర్ అశ్రిత, డాక్టర్ కీర్తన, డాక్టర్ అమర్, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ స్వరూప, డాక్టర్ రమేష్, నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన క్యాడెట్లతో ప్రిన్సిపాల్ షైనీ, శారాసూజన్

ఎన్‌సీసీ ట్రైనింగ్‌లో జేఎంజే విద్యార్థులకు పతకాలు

తెనాలి అర్బన్, జనవరి 22: చేబ్రోలులో నిర్వహించిన ఆంధ్రా గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ ట్రైనింగ్ క్యాంపులో జేఎంజే విద్యార్థులు పతకాలు సాధించారు. ఈ నెల 13 నుంచి 21 వరకు నిర్వహించిన క్యాంపులో పలు కళాశాలల నుంచి 305మంది క్యాడెట్లు పాల్గొన్నారు. జేఎంజే కళాశాల నుంచి వెళ్లిన ఎన్‌సీసీ క్యాడెట్లకు క్యాంపులు నిర్వహించిన పోటీల్లో 30 పతకాలతో పాటు ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్ సాధించారు. కె.రేణుక వివిధ పోటీలలో ఐదు బంగారు పతకాలు గెలుచుకుని బెస్ట్ ఫైరర్‌గా పేరు పొందింది. అంకిత, శ్రీలక్ష్మి, రాజకుమారి, విజయ, మహిమ, అనూష టగ్‌ఆఫ్‌వార్‌లో బంగారు పతకాలు పొందారు. పతకాలు సాధించిన క్యాడెట్లను, శిక్షణ ఇచ్చిన కేర్ టేకర్ శారాసూజన్‌లను ప్రిన్సిపాల్ డాక్టర్ షైనీ, అధ్యాపకులు సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

పేదల పాలిటవరం అన్న క్యాంటీన్



అన్న క్యాంటీన్‌లో ఆహారం అందిస్తున్న నిర్వాహక కమిటీ సభ్యులు

తెనాలి రూరల్, జనవరి 22: పేదల పాలిట వరంలా అన్న క్యాంటీన్ సేవలు అందుతున్నాయని క్యాంటీన్ నిర్వాహక సభ్యులు చెప్పారు. మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలిలోని మార్కెట్ ఏరియాలో నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్-1కు అన్నదాసు నిహాన్ రెండో పుట్టినరోజును పురస్కరించుకుని వారి తల్లిదండ్రులు అన్నదాసు కిరణ్‌కుమార్, లావణ్య దంపతుల సహకారంతో ఆహారం అందించారు. అన్న క్యాంటీన్-2కు మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాధవి దంపతుల సహకారంతో ఆహారం అందించారు. కార్యక్రమంలో దాతల కుటుంబసభ్యులు, క్యాంటీన్ నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అన్నవరంలంకలో ప్రధానోపాధ్యాయుడికి ప్రింటర్‌ను అందజేస్తున్న దాతలు వెంకట్రావు, నరసమ్మ

దాతల సాయం అభినందనీయం: హెచ్‌ఎం మల్లేశ్వరరావు

కొల్లిపర, జనవరి 22: విద్యాభివృద్ధికి దాతల సాయం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు టి.మల్లేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నవరంలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థులు పులగం మహేష్‌బాబు, సుజాత అందజేసిన ప్రింటర్‌ను తల్లిదండ్రులు వెంకట్రావు, నరసమ్మ ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని మెరుగైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా అనేక మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి శ్రీరామ్, గ్రామపెద్ద గోనా శివయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సువార్త స్వస్థత మహాసభలను జయప్రదం చేయండి

తెనాలి రూరల్, జనవరి 22: క్రైస్ట్ టెంపుల్ ఆధ్వర్యంలో ఈ నెల 30, 31 ఫిబ్రవరి 1, 2 తేదీల్లో తెనాలిలో నిర్వహించనున్న సువార్త స్వస్థత మహాసభలకు ప్రభువు భక్తులందరూ పాల్గొని జయప్రదరం చేయాలని రెవరెండ్ మేకల సునీల్, కూచిపూడి ప్రేమసాగర్‌లు కోరారు. సోమవారం పట్టణంలోని మారీసుపేటలో మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి సభల వివరాలను వెల్లడించారు.

అసత్య ప్రచారాలపై ధూళిపాళ్ళ న్యాయపోరాటం

● నరేంద్రకుమార్‌కు బాసటగా నిలిచిన దళిత సంఘాలు
● అంబేద్కర్ పేరుతో నీచ రాజకీయాలపై సర్వత్రా ఆగ్రహం

పొన్నూరుటౌన్, జనవరి 22: మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుతో తనపై జరుగుతున్న అసత్య ప్రచారాలపై మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. ఇటీవల విజయవాడలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా సోషల్ మీడియాలో నరేంద్రకుమార్‌పై అసత్య ప్రచారాలు పెద్దఎత్తున సాగాయి. అధికారంలోకి వస్తే అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో కూల్చి అమరావతిలో స్థాపిస్తాం అని నరేంద్రకుమార్ పేరుతో అసత్య ప్రచారాలు రాష్ట్రవ్యాప్తంగా పలు సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రచారం సాగించారు. ఈ ప్రచారంపై రాష్ట్రంలోని, జిల్లాలోని, పొన్నూరులోని దళిత సంఘాల నాయకులు అప్రమత్తమై నరేంద్రకుమార్ దృష్టికి తెచ్చారు. నరేంద్రకుమార్ అప్పటికప్పుడు విలేకర్ల సమావేశం పెట్టి ఈ వాఖ్యలను తాను చేయలేదని అసత్య ప్రచారాలుగా ప్రకటించారు. రాజకీయ కుట్రకోణంలోనే ఈ అసత్య ప్రచారం సాగుతున్నట్లు గుర్తించిన దళిత సంఘాల నాయకులు నరేంద్రకుమార్‌కు బాసటగా నిలిచారు. రెండోరోజు నరేంద్ర సాక్ష్యాధారాలతో ఈ అసత్య ప్రచార వివరాలను జతచేసి పొన్నూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్వయంగా రాష్ట్ర మంత్రి అప్పలరాజు, పీఆర్వో ఫేస్‌బుక్ వేదికగా నరేంద్రకుమార్‌పై అసత్య ప్రచారాలు సాగించినట్లు గుర్తించారు. అలాగే పల్నాడు జిల్లా నరసరావుపేట వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి అనుచరుడు, పీఏ, అసత్య ప్రచార పోస్టులు సోషల్ మీడియాలో పెట్టినట్లు సాక్ష్యాధారాలు టీడీపీ నేతలు సేకరించారు. నరేంద్రకుమార్ ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు కేసు నమోదుచేయకపోవటంపై నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమాన్ని ఆశ్రయించారు. అంతేకాకుండా కేసు నమోదు చేయకుండా తాత్సారం చేసిన పొన్నూరు పోలీసులపై కూడా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

దళితుల పేరుతో కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం: ధూళిపాళ్ళ

తెలుగుదేశం పార్టీకి తనకు దళితులను దూరం చేసేలా అధికార వైసీపీ అసత్య ప్రచారాల కుట్రకు తెరతీసిందని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ పేరుతో తనపై చేస్తున్న దుష్ప్రచారాలను ఖండించారు. తాను అనని మాటలను తన ఫొటో పెట్టి వైసీపీ నేతల అనుచరులు ఈ అసత్య ప్రచారాల పోస్టులు పెట్టినట్లు గుర్తించామని చెప్పారు. అమలాపురంలో జరిగిన సంఘటనలాగా కృష్ణ, గుంటూరు ప్రాంతాల్లో కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా నీచ నికృష్ట రాజకీయాలకు వైసీపీ తెరతీసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ వాదులు ఈ అసత్య ప్రచారాలను గుర్తించి తనకు బాసటగా నిల్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. తనకు న్యాయం చేసి వైసీపీ కుట్రకోణాన్ని బయటపెట్టకపోతే న్యాయపోరాటం సాగిస్తానన్ని నరేంద్రకుమార్ స్పష్టం చేశారు.

ఊరూ వాడా రామనామ జపమే...



వైకుంఠపురంలో అలంకరించి పూజలు చేస్తున్న అర్చకులు



కాటూరి శిల్పశాలలో రూపొందించిన అయోధ్య రామ మందిర నమూనా

తెనాలి అర్బన్, జనవరి 22: అయోధ్యలో రామ మందిర ప్రాణప్రతిష్ట సందర్భంగా తెనాలి పట్టణం, రూరల్ గ్రామాల్లో ఊరూవాడ అంతటా రామనామ జపం చేశారు. భక్తులు ఇళ్లలో టీవీలకు పరిమితమై రామమందిర బాలరామును ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని కన్నుల పండువగా తిలకించారు. పట్టణంలో పలు రామాలయాలలో భక్తులు పెద్దసంఖ్యలో పూజలు చేశారు. పలు సంఘాల ఆధ్వర్యంలో వీధులలో కాషాయ పతాకాలు ఏర్పాటుచేసి భక్తిపాటలతో వీనులవిందు చేశారు. వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పూలతో అలంకరించిన వేదిక వద్ద ఉంచి ప్రత్యేక పూజలుచేశారు. దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈవో తిమ్మానాయుడు, ట్రస్ట్ ఛైర్మన్ కంభం సాయిబాబు, సభ్యులు, ప్రధాన అర్చకులు సత్యనారాయణ గౌతమ, అళహరి రవి తదితరులు పాల్గొన్నారు. రజకచెరువు వద్ద రామాలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, కౌన్సిలర్ గొడవర్తి హరేరామ్, కౌన్సిలర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సూర్యశిల్పశాలలో శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర, శ్రీహర్షలు రామమందిర నమూనాను రూపొందించి ప్రదర్శించడంతో భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. ఐతానగర్‌లో భక్తులకు మురళీకృష్ణ ప్రసాదాలు పంపిణీ చేశారు. మార్కెట్ సెంటర్‌లో దొంగరాముని ఆలయంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికార ప్రతినిధి పాటిబండ్ల రామకృష్ణ, ఈవో అమర్‌నాథ్ పాల్గొన్నారు. మారీసుపేటలో అప్పలస్వామిగుడి వద్ద సీతరాముల విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో తులసీ దళార్చన నిర్వహించారు. రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, ఎస్‌బి శివ, ఈవో శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు, బాలకృష్ణ, కౌన్సిలర్ త్రిమూర్తి పాల్గొన్నారు.

● కొల్లిపర: మండలంలోని రామాలయాలు శ్రీరామకీర్తనలతో మారుమోగాయి. భక్తులు ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేకపూజలు, భజనలు చేశారు. కొల్లిపరలో శ్రీదేవిభూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో పండితులు జగన్నాధాచార్యులు గ్రామంలోని రామాలయాల్లో భక్తులచే ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరాముని విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. అలాగే కొల్లిపర శ్రీసాయిబాబా మందిరంలో అయోధ్య శ్రీరామమందిర ప్రతిరూపాన్ని పూలతో చిత్రీకరించారు.

● తెనాలి రూరల్: వాసవిక్లబ్ తెనాలి సహకారంతో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. గాంధీచౌక్, నెహ్రూరోడ్డులోని శ్రీగోవర్ధనస్వామి ఆలయం వద్ద ప్రసాదాలను అందించారు. క్లబ్ ఇంటర్‌నేషనల్ డైరెక్టర్ గోనుగుంట్ల జయంత్‌కుమార్, అధ్యక్షుడు ఓబులిశెట్టి రమేష్, సుబ్బారావు, గొడవర్తి మల్లిఖార్జునరావు, ఆలపాటి కామేశ్వరరావు, గోనుగుంట్ల జయంత్‌కుమార్, తాడికొండ రాఘునాథబాబు, అడవి సంపత్, గుప్తా, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రామనామ స్మరణతో మారుమోగిన పల్లెలు

పొన్నూరు టౌన్: అయోధ్యలో రామమందిర స్వప్నం సాకారమైనవేళ సోమవారం పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో అంతటా రామనామ స్మరణతో మారుమోగింది. రామనామ జపాలు, సంకీర్తనలతో శోభాయాత్రలను నిర్వహించారు. రామాలయాలు, సాయిమందిరాలలో రామనామ జప, ఏకాహాలు జరిగాయి. బ్రాహ్మణకోడూరులో రామినేని ఫౌండేషన్ అధ్యక్షుడు రామినేని ధర్మప్రచారక్ ఆధ్వర్యంలో శోభాయాత్రను నిర్వహించారు. పలు గ్రామాల్లో జరిగిన పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. చేబ్రోలు మండలం శలపాడు కోదండరామాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

అంగన్‌వాడీ వర్కర్లు, సీఐటీయూ నాయకుల అరెస్టు



త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అదుపులోకి తీసుకున్న కార్యకర్తలతో సీపీఎం నాయకులు



వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అంగన్‌వాడీలతో మాట్లాడుతున్న టీడీపీ మహిళా నేతలు



పొన్నూరు: రూరల్ సీఐ రాంబాబుతో మాట్లాడుతున్న కమ్యూనిస్టు నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

తెనాలి అర్బన్, జనవరి 22: గత 42 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఎస్మా చట్టాన్ని ప్రకటించిన ప్రభుత్వం సోమవారం నుండి అంగన్‌వాడీలపై చర్యలు మొదలుపెట్టింది. ఛలో విజయవాడ నేపథ్యంలో ఎక్కడికక్కడ అంగన్‌వాడీ వర్కర్లను, సీఐటీయూ నాయకులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. మరికొందరు అంగన్‌వాడీ వర్కర్లు విజయవాడ ఆందోళనకు తరలివెళ్లారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అరెస్టు చేసిన వర్కర్లను టీడీపీ మహిళానేతలు పరామర్శించి ధైర్యం చెప్పారు. మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు రమ్య మాట్లాడుతూ, తల్లిని చెల్లిని బయటకు గెంటిన జగన్ అంగన్‌వాడీ మహిళలపై కూడా అదే రీతిలో వ్యవహరించారన్నారు. త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐటియు నాయకులు హుస్సేన్‌వలి, బాబుప్రసాద్, మరికొందరు మహిళలను అరెస్టు చేశారు. రైతు సంఘం ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. మహిళలని కూడా చూడకుండా అర్ధరాత్రి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడం శోచనీయమని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి పాల్పడుతున్న దుర్మార్గాలకు వ్యతిరేకంగా రాష్ట్ర బంద్‌కు సమాయత్తమవుతామన్నారు.

పొన్నూరులో...

పొన్నూరు టౌన్: చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా పొన్నూరు రూరల్, అర్బన్ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి నుంచే అంగన్‌వాడీ కార్యకర్తలను ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులను ముందస్తు అరెస్టు నోటీసులను జారీచేశారు. చలో విజయవాడ వెళ్లకుండా అంగన్‌వాడీ కీలక కార్యకర్తలను అరెస్టుచేసి సోమవారం ఉదయం పొన్నూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అలాగే ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు, సీఐటీయూ పట్టణ కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబులను ముందుస్తు అరెస్టు నోటీసులను అందించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ 42మంది రోజులు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించినట్లు చెప్పారు. ప్రభుత్వం స్పందించకుండా తమపై కఠినవైఖరి అవలభించిందని ఆరోపించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఎంపీ సుకన్య, బి.పద్మజ, సీహెచ్ దుర్గ, దాసరి సుజాత, నిమ్మకూరి భవాని నాగేంద్రమ్మలను పోలీసులు అరెస్టు చేశారు.

పారదర్శకంగా ఓటరు నమోదు ప్రక్రియ

● తహసీల్దార్ రవిబాబు

తెనాలి రూరల్, జనవరి 22: ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు వంటి ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని, ఓటరు లిస్ట్‌పై అభ్యంతరాలుంటే తమదృష్టికి తెస్తే పరిష్కరిస్తామని తహసీల్దార్ రవిబాబు చెప్పారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయపార్టీల నాయకులతో ఓటరులిస్ట్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు కేసన కోటేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ స్వగ్రామంలో ఓటు ఉండి వేరే ప్రాంతంలో జీవించేవారు ఆ ప్రాంతంలో కూడా ఓటు నమోదుచేసుకునే అవకాశాలున్నాయని, ఈ మధ్యకాలంలో గ్రామ, పట్టణ ప్రాంతాల్లో మృతుల ఓట్లు కూడా తక్షణమే తొలగించేలా చూడాలని తహసీల్దార్‌ను కోరారు. అటువంటి వాటిపై చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

తెనాలి నియోజవర్గంలో ఓటర్లు 2,64,894

తెనాలి నియోజవర్గంలో ఓటర్లు 2,64,894మందిగా నమోదు అయినట్లు తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్ తెలిపారు. తెనాలి రూరల్‌లో పురుషులు 31,301 మందికాగా స్త్రీలు 33,361మంది, ట్రాంజెండర్‌లు నలుగురు కలిపి 64,666మంది ఉన్నట్లు చెప్పారు. తెనాలి అర్బన్ పరిధిలో పురుషులు 74,584మంది, స్త్రీలు 80446మంది, ట్రాన్స్‌జెండర్స్ 33మంది మొత్తం 1,55,063 మంది అన్నారు.. కొల్లిపర మండలంలో పురుషులు 21718, స్త్రీలు 22988, ట్రాన్స్‌జెండర్స్ 1 మొత్తం44,707 మంది ఉన్నారన్నారు. నియోజవర్గ వ్యాప్తంగా ప్రవాస భారతీయులు 170మంది, సర్వీసు ఓటర్లు 288 కలిపి 2,64,894 ఉన్నట్లు తెలిపారు.

పెదకాకాని మండలంలో మొత్తం ఓటర్లు 64,871

పెదకాకాని: పెదకాకాని మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో మొత్తం ఓటర్లు 64,871 మంది ఉన్నట్లు తహసీల్దార్ ఎం రత్నం సోమవారం ప్రకటనలో తెలిపారు. పురుషులు 30947, స్త్రీలు 33921, ట్రాన్స్‌జెండర్స్ 3 ఉన్నారన్నారు.

బాతులు తరలిస్తున్న లారీ బోల్తా

పెదకాకాని, జనవరి 22: బాతులను తరలిస్తున్న లారీ బోల్తాపడి 8మంది ఖమ్మం వాసులకు గాయాలయ్యాయి. గుంటూరు జిల్లా పెదకాకాని మండల పరిధిలో జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ బోల్తాపడింది. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం నుంచి బాతుల లోడుతో లారీ మద్రాసు వెళ్తూ తక్కెళ్ళపాడు శివారులోని సర్వీసురోడ్డు నుంచి మరోలారీ హైవే పైకి దూసుకు రావడంతో ఈ లారీ అదుపుతప్పి రోడ్డుపై బోల్తాపడింది.

నిత్యావసరాల పంపిణీ



పేదలకు నిత్యావసరాలు అందచేస్తున్న లయన్స్ సిటిజన్స్ క్లబ్ నిర్వాహకుడు

పొన్నూరు టౌన్, జనవరి 22: పట్టణంలోని 12వ వార్డులో నిరుపేదలకు సోమవారం నిత్యావసరాలను పంపిణీ చేశారు. లయన్స్ సిటిజన్స్ క్లబ్ అధ్యక్షుడు గూడవలి గంగాధర్ ఆధ్వర్యంలో రోడ్డుపక్కన చెప్పులు కుట్టుకునే కార్మికులకు పెద్ద గొడుగులు, నిత్యావసరాలను అందించారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యాక్షుడు షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాసవీ ఆలయంలో దీపోత్సవం

తెనాలి అర్బన్, జనవరి 22: బోసురోడ్డులోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సోమవారం రాత్రి దీపోత్సవం నిర్వహించారు. అయోధ్యలో రామ మందిర ప్రాణప్రతిష్ట సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో దీపోత్సవం, హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, పుష్ప దంపతులు పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి చాలీసా పారాయణ చేశారు. కమిటీ అధ్యక్షుడు నూకల వేణుగోపాలరావు, కార్యదర్శి బూరెల నరసింహారావు, ఉప్పల వరదరాజులు పర్యవేక్షించారు.

పారాలీగల్ వలంటీర్లకు దరఖాస్తు చేసుకోవాలి

పొన్నూరు టౌన్, జనవరి 22: పొన్నూరు మండల న్యాయసేవాధికార సంస్థ పరిధిలో సేవలు అందించేందుకు పారాలీగల్ వలంటీర్ల నియామకం చేపడుతున్నట్లు మండల న్యాయ సేవాధికారసంస్థ ఇన్‌చార్జి ఛైర్మన్ పి.రమాదేవి సోమవారం తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండి సేవా కార్యక్రమాలలో ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలో తమ బయోడేటాను న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో అందచేయాల్సిందిగా సూచించారు. వివరాలకు కోసం 9290431326 నంబర్‌ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

రహీం సాహెబ్‌కు కవి సత్కారం

పొన్నూరు టౌన్, జనవరి 22: పొన్నూరు పట్టణానికి చెందిన కవి, రచయితకు కవి సత్కారం లభించింది. ఇటీవల హైదరాబాద్ త్యాగరాయ గానసభలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 127వ శతార్థిక కవి సమేళనం జరిగింది. ఉభయ తెలుగురాష్ట్రాల నుంచి పెద్దఎత్తున కవులు రచయితలు సమ్మేళనంలో పాల్గొన్నారు. ఎవ్వరికి ఎవ్వరు అనే శీర్షికతో కవితాగానం ఆలపించిన షేక్ రహీం సాహెబ్‌ను కళావేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సత్కరించారు.

అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపుతాం



సమావేశంలో పాల్గొన్న జనసేన, టీడీపీ నాయకులు

చేబ్రోలు, జనవరి 22: రానున్న ఎన్నికలో టీడీపీ, జనసేన పొత్తుతో సమన్వయంగా పనిచేస్తూ అరాచక, వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతామని టీడీపీ, జనసేన మండల అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, చెందు శ్రీరాములు అన్నారు. చేబ్రోలు టీడీపీ కార్యాలయంలో సోమవారం ఇరుపార్టీల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో రెండుపార్టీల నాయకులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి వాటిపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

భారత్ జోడో యాత్రను అడ్డుకుంటున్న బీజేపీ

● కాంగ్రెస్ నాయకుడు రవీంద్రనాథ్

పొన్నూరుటౌన్, జనవరి 22: భారత్ జోడో యాత్రకు బీజేపీ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు జక్క రవీంద్రనాథ్ ఆరోపించారు. సోమవారం విలేకరుల సమావేశంలో రవీంద్రనాథ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీ ప్రజామద్దతు కోల్పోయిందన్నారు. తిరిగి అధికారంలోకి రావటంకోసం ప్రతిపక్షాలపై దాడులకు తెగబడుతూ పశుసంస్కృతిని అవలంభిస్తోందని ఆరోపించారు. అసోంలో జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని కోరారు. రానున్న రోజుల్లో భారత్ జోడో యాత్రతో బీజేపీ ప్రభుత్వం పతనం అవుతుందని తెలిపారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు చలికొండ రవిబాబు, కాకుమాను సంపంగిరావు, రేవంత్ పాల్గొన్నారు.



ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్ ఖేదార్‌నాథ్ తదితరులు

పొన్నూరు నియోజకవర్గంలో 2.25 లక్షల ఓటర్లు

● పురుషులకన్నా 8909 మంది మహిళా ఓటర్లు అధికం
● 14 మంది ట్రాన్స్ జెండర్లు ● 2283 మంది దివ్యాంగులు

పొన్నూరు టౌన్, జనవరి 22: పొన్నూరు నియోజకవర్గంలో 2,25,297 మంది ఓటర్లు నమోదైనట్లు ఎస్ శ్రీకాంత్ ఖేదార్‌నాథ్ తెలిపారు. సోమవారం తుది ఓటర్లను ప్రకటించారు. నియోజకవర్గంలో 108187మంది పురుష ఓటర్లు ఉండగా 117096మంది మహిళా ఓటర్లు నమోదైనట్లు చెప్పారు. పురుషుల కన్న 8909 మంది మహిళలు అధికంగా ఓటర్లుగా ఉన్నారు. 14మంది ట్రాన్స్‌జెండర్లు ఉండగా 49మంది ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు ఉన్నారు. 2283మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. 18 నుంచి 19ఏళ్ల లోపు 4612మంది ఓటు హక్కు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. 80ఏళ్లకు పైబడి 3721మంది ఓటర్లు ఉన్నారన్నారు. 518మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. 1082మంది ఓటర్ల నిష్పత్తికి 717మంది ఓటర్లుగా నమోదైనట్లు చెప్పారు. పొన్నూరు పురపాలక సంఘంలో 50,055 మంది ఓటర్లు ఉండగా 23,760మంది పురుషులు, 26290మంది మహిళలు, ఐదుగురు ఇతరులు నమోదైట్లు చెప్పారు. రూరల్ మండలంలో 51,343మంది ఓటర్లు ఉండగా 24,861మంది పురుషులు, 26481 మంది మహిళలు, 1 ట్రాన్స్‌జెండర్ ఓటరు ఉన్నారు. చేబ్రోలు మండలంలో 59028మంది మొత్తం ఓటర్లు ఉండగా 28619 మంది పురుష ఓటర్లు, 30404మంది మహిళలు, 5మంది ట్రాన్స్‌జెండర్లు, పెదకాకాని మండలంలో 64871 మంది ఓటర్లు ఉండగా 30947 పురుషులు, 33921 మహిళలు, ముగ్గురు ట్రాన్స్‌జెండర్లు ఓటర్లుగా నమోదైనట్లు చెప్పారు. ఓటర్ల జాబితాను అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బీఎల్వోల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

మృతులకు నరేంద్ర నివాళి

పొన్నూరు టౌన్, జనవరి 22: పొన్నూరు పట్టణంలో మృతులకు సోమవారం మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ నివాళి అర్పించారు. 7వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్త నాగిపోగు కోటి తల్లి మృతి చెందారు. అలాగే మరో కార్యకర్త తండ్రి మృతిచెందారు. 21వ వార్డుకు చెందిన లారీ క్యాబిన్ బాడీ వడ్రంగి మేస్త్రీ మహ్మద్ ఖాసీమ్ మృతి చెందారు. మృతుల గృహాలకు వెళ్లిన నరేంద్రకుమార్ మృతులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

పట్టణాలకు దీటుగా గ్రామాలను తీర్చిదిద్దుతున్నాం

తెనాలి రూరల్, జనవరి 22: పట్టణాలకు తీసిపోకుండా గ్రామాలను తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. సోమవారం మండలంలోని కంచర్లపాలెంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే చేరువచేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరరావు, పలు శాఖల అధికారులు, వైసీపీ నాయకులుపాల్గొన్నారు.

అక్కినేనికి స్వరలయ కళాకారుల నివాళి

తెనాలి అర్బన్, జనవరి 22: దివంగత సినీనటుడు అక్కినేని నాగేశ్వరరావుకు స్వరలయ వేదిక కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన వర్ధంతి పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ అధ్యక్షుడు సాయిలక్ష్మరాజు మాట్లాడుతూ, నారదునిగా నాటకరంగ ప్రవేశం చేసిన అక్కినేని ధర్మపత్ని చిత్రంలో తొలి పాత్ర పోషించారని చెప్పారు. పలు చిత్రాలలో పలు పాత్రలు పోషించిన ఆయన తెలుగు ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని చెప్పారు. విశ్రాంత బ్యాంకు అధికారి సుబ్రహ్మణేశ్వరరావు మాట్లాడుతూ, 256 సినిమాలలో నటించిన అక్కినేని పద్మ అవార్డులు అందుకున్న తొలినటుడు అని చెప్పారు. శ్రీధర్, మల్లేశ్వరరావు, సురేష్, హేమాచారి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 10 దరఖాస్తులు

సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకు 10 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 3, పోలీసు 3, విద్యుత్ 1, ఎక్సైజ్ 1, ఇతర సమస్యలపై 2 దరఖాస్తులు అందాయని కార్యాలయ వర్గాలు తెలిపారు.

పెదకాకానిలో చోరీ.. బంగారం అపహరణ

పెదకాకాని, జనవరి 22: పెదకాకానిలో చోరీ జరిగినట్లు సోమవారం పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. స్థానిక అంబేద్కర్‌నగర్ రెండో లైనులో పెండ్యాల శ్రీధర్, దుర్గా దంపతులు నివసిస్తున్నారు. శ్రీధర్ లారీ డ్రైవర్ కావడంతో ఈ నెల 19న డ్యూటీకి వెళ్ళాడు. అతని భార్య దుర్గ తన పుట్టిల్లు అయిన రాజమండ్రి వెళ్ళింది. తిరిగి సోమవారం మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించారు. తలుపులను పగలగొట్టి లోపలికి వెళ్లిన దొంగలు బీరువాను పగలగొట్టారు. అందులో ఉన్న బంగారపు వస్తువులు 15 గ్రాముల నెక్లెస్, ఆరు గ్రాముల ఉంగరం, 12 గ్రాముల బుట్టలు, వెండి వస్తువులను, ఇంటి ముందు ఉంచిన స్కూటర్ను కూడా దొంగిలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెదకాకాని పోలీసులు తెలిపారు.